జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 191 విశాఖపట్నం ఆదివారం 27 మార్చి 2022 8 పేజీలు వెల : 5.00




# ఉచిత రేషన్ ఆరు నెలలు పొడిగింపు

ఢిల్లీ: దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉచిత రేషన్ పథకాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కరోనా సంక్షోభం కారణంగా ప్రజలెవరూ ఆకలితో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన(పీఎంజీకేఏవై) పథకాన్ని ప్రవేశపెట్టింది. నిర్ణీత కాల వ్యవధితో ప్రవేశ పెట్టిన ఈ పథకం గడువు ఒకసారి ముగియగా.. పొడిగించింది. ఇప్పుడు మళ్లీ ఈ పథకాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం.ఈ పథకం గడువును పొడిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. "దేశంలోని ప్రజల శక్తిని మరింత బలోపేతం చేసేందుకు పీఎం గరీబ్ కల్యాణ్ అన్నయోజనను మరో ఆర్నెళ్ల పాటు అంటే సెప్టెంబర్ 2022 పొడిగించాలని కేంద్రం నిర్ణయించింది. ఇంతకుముందు లాగే 80 కోట్ల మందికి పైగా ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోగలరు" అని ట్వీట్‌లో ఆయన పేర్కొన్నారు.కాగా, ఈ పథకాన్ని కరోనా నేపథ్యంలో ఏప్రిల్ 2020 నుంచి ప్రారంభించింది కేంద్ర ప్రభుత్వం. దీనికింద అర్హులైన ప్రజలకు ఉచిత రేషన్ పంపిణీ చేస్తోంది. అయితే, ఈ పథకాన్ని పలుమార్లు గడువు పెంచుతూ వచ్చింది. తాజాగా మార్చి నెలాఖరుతో గడువు ముగియనుండటంతో.. కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో దీనిపై చర్చించారు. ఈ పథకాన్ని మరోసారి పొడిగించాలని నిర్ణయించారు. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రధాని మోదీ వెల్లడించారు.

# ఏప్రిల్ 2న కొత్త జిల్లాలను ప్రారంభించనున్న జగన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్వ్యస్థీకరణ అంశం కొలిక్కి వస్తోంది. వారం రోజుల్లో తుది నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అన్ని జిల్లా కేంద్రాల్లో అధికారులు కార్యాలయాలను గుర్తించారు. కొత్తగా ఏర్పాటయ్యే 13 జిల్లాలను ముఖ్యమంత్రి వైఎన్ జగన్‌మోహన్‌రెడ్డి ఉగాది రోజున (ఏప్రిల్ 2) లాంఛనంగా ప్రారంభిస్తారు. కొత్త జిల్లాలకు కలెక్టర్, ఒక జేసీ, ఎస్పీని ప్రభుత్వం నియమించనుంది. రెవెన్యూ డివిజన్లు కూడా పెరిగే అవకాశం ఉంది. పోలీస్ శాఖలోనూ విభజనకు కసరత్తులు జరుగుతున్నాయి. మరోవైపు ఆర్థిక శాఖ కూడా ఉద్యోగుల విభజన అంశాన్ని పూర్తి చేస్తోంది. ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన వినతులను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. ఈ క్రమంలో కొన్ని జిల్లాల పేర్లు మార్పు, కొన్ని మండలాల జిల్లాల మార్పులు వంటి అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.




# కశ్మీర్ ఫైల్స్ కలెక్షన్స్ పండిట్ల కోసం వాడండి: కేజ్రీవాల్



ఢిల్లీ:'ద కశ్మీర్ ఫైల్స్' చిత్రం ద్వారా వచ్చిన డబ్బులను కశ్మీర్ పండిట్ల సంక్షేమం కోసం వినియోగించాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేంద్రానికి సూచించారు. మీడియాతో శనివారం జరిగిన ఒక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ అంశాన్ని బీజేపీ రాజకీయం కోసం, ధనార్జన కోసమే వాడుకుంటోందని ఆయన విమర్శించారు. "గడిచిన పాతికేళ్లలో బీజేపీ పదమూడేళ్లు అధికారంలో ఉంది. వరుసగా గత ఎనిమిదేళ్ల నుంచి దేశాన్ని పాలిస్తోంది. అయినా, కశ్మీర్ పండిట్లు ఎవరూ తిరిగి కాశ్మీర్ వెళ్లలేకపోయారు. కశ్మీర్ పండిట్లపై జరిగిన దురాచారాల్ని బీజేపీ రాజకీయం కోసం ఉపయోగించుకుంది. ఇప్పుడు ఈ అంశంతో సినిమా తీసి, డబ్బులు కూడా సంపాదించుకుంటోంది. ఇప్పటికే సినిమా 200 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమా ద్వారా వచ్చిన డబ్బులను కశ్మీర్ పండిట్ల సంక్షేమం కోసం వాడాలి. వాళ్లు కాశ్మీర్ తిరిగొచ్చి స్థిరపడేందుకు ఈ డబ్బులు ఉపయోగించాలి. దేశ ప్రజలంతా సినిమా చూడాలి అని బీజేపీ అనుకుంటే చిత్రాన్ని యూట్యూబ్‌లో ఉంచాలి" అని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో సినిమాకు పన్ను మినహాయింపు ఇవ్వడాన్ని కూడా కేజ్రీవాల్ విమర్శించారు.

# పార్టీ ప్రక్షాళనపై కాంగ్రెస్ ఫోకస్..

## ఏఐసీసీ భేటీలో కీలక నిర్ణయాలు..



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని అధిష్టానం అడుగులేస్తోంది. దీనిలో భాగంగా కీలక నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తోంది. శనివారం జరిగిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జిల భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు ధరల పెరుగుదలపై ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. సామాన్యుడి నడ్డి విరుస్తున్న పెట్రోల్, గ్యాస్, ఇతర నిత్యావసర ధరలపై వచ్చేనెల దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ. ఢిల్లీలో మూడు గంటలపాటు కొనసాగిన మీటింగ్‌లో పార్టీకి పునర్వైభవం తేవడంతోపాటు ఎన్డీయే ప్రభుత్వంలో ధరల పెరుగుదల అంశంపై రాజీలేని పోరాటం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చింది హస్తంపార్టీ. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవంతో సమూల ప్రక్షాళనపై దృష్టి పెట్టింది . అంతర్గత కుమ్ములాటలతో కొట్టుమిట్టాడుతున్న పార్టీని గాడిలో పెట్టేందుకు కసరత్తు చేశారు. పార్టీని బతికించుకోవడంతోపాటు పూర్వవైభవం తెచ్చేలా చర్చించారు. అయితే పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి బదులు ప్రియాంకాగాంధీ హాజరయ్యారు. రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి పై పలు సూచనలు, అభిప్రాయాలను నాయకులు అధిష్టానికి విన్నవించారు. ఈ భేటీలో సంస్థాగత నిర్మాణంపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వారం రోజుల పాటు వినూత్న నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 7 వరకు దేశ వ్యాప్తంగా దశల వారీగా ఆందోళనలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. అధిక ధరలకు నిరసనగా ఈ నెల 31న గురువారం ఉదయం 11గంటలకు దేశ ప్రజలంతా తమ ఇంటి ముందు, బహిరంగ ప్రదేశాల్లో గ్యాస్ సిలిండర్లు ప్రదర్శిస్తూ.. డప్పులు (థాలీ బజావో) కొడుతూ గంటలు మోగించాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా కోరారు.

# నవ్వుతూ చెబితే నేరం కాదు..

## ద్వేషపూరిత ప్రసంగం ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఈశాన్య ఢిల్లీ అల్లర్ల ద్వేషపూరిత ప్రసంగాల కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో చేసే ప్రసంగం సాధారణ సమయంలో చేసిన ప్రసంగానికి భిన్నంగా ఉంటుందని పేర్కొంది. కొన్నిసార్లు ఎలాంటి ఉద్దేశం లేకపోయినా చక్కని వాతావరణం కోసం ప్రసంగిస్తుంటారని తెలిపింది. ఏ విషయమైనా చిరునవ్వుతో చెబితే అది నేరం కాదని, కానీ అభ్యంతరకరంగా మాట్లాడితే మాత్రం నేరపూరితం కావచ్చని జస్టిస్ చంద్రధారి సింగ్ అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్, ఎంపీ పర్వేష్‌వర్మలపై ద్వేషపూరిత (మిగతా 3లో..)




# పోలవరంపై కేంద్రం దగా..

## వడ్లపై పోరాటంలో అఖిలపక్షాన్నీ కలుపుకుపోవాలి: సీపీఎం

న్యూఢిల్లీ, : పోలవరం విషయంలో కేంద్ర ప్రభుత్వం మరోసారి దగా చేసిందని సీపీఎం నేతలు విమర్శించారు. ఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన సీపీఎం కేంద్ర కమిటీ సమావేశాలు శనివారంతో ముగిశాయి. కేరళలో జరిగే 23వ సీపీఎం జాతీయ మహా సభల్లో సమర్పించే సంస్థగత నివేదికపై చర్చ, దేశ ప్రస్తుత పరిస్థితులు, ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు,కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, భవిష్యత్ పోరాటాలపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల నుంచి రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస రావు, తమ్మినేని వీరభద్రం, కేంద్రకమిటీ సభ్యులు సమావేశాలకు హాజరయ్యారు. సమావేశం అనంతరం వారు సుర్జీత్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పోలవరం చూసి కేంద్ర జలశక్తి శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పిన మాటలను పార్లమెంట్ లోప్రకటన సందర్భంగా మార్చేశారని ఏపీ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు ఆరోపించారు. కేంద్రానికి పోలవరంపై శ్రద్ధ లేదని, అశాస్త్రీయంగా వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం విషయంలో బాధ్యత తీసుకోవాలని కోరారు. విశాఖ రైల్వే జోన్ విషయంలోనూ వివాదాన్ని రేపుతున్నారని, ఏపీ అప్పులు పరిధి దాటిపోయాయని శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు. అప్పు పేరుతో తెచ్చిన నిధులను ఏం చేస్తున్నారో రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చెయాలని డిమాండ్ చేశారు. రాజధానిగా అమరావతే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, అలాగే స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటికరణను వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచారని తెలంగాణా రాష్ట్ర



కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. చంద్రబాబు హయాంలో చార్జీల పెంపుపై పెద్ద ఎత్తున ఆందోళన జరిగిందని, చంద్రబాబు అధికారం కోల్పోయారని గుర్తు చేశారు. ప్రభుత్వం ధరలు తగ్గించక పోతే మళ్లీ ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.వరి కొనుగోలు విషయంలో కేంద్ర, రాష్ట్రాలు బాధ్యత తీసుకోవాలని తమ్మినేని కోరారు. కేసీఆర్ బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేసీఆర్ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు. వరి విషయంలో బీజేపీ, టీఆరెస్ తగాదాలా కాకుండా అఖిలపక్షాన్ని కూడా కలుపుకుపోవాలని సూచించారు. రాజకీయాలను, కేంద్ర రాష్ట్ర సంబంధాలను కలపొద్దని అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు ముందు ఫ్రంట్‌లు సక్సెస్ కావన్న తమ్మినేని కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని కోరారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# విచ్చలవిడిగా రేషన్ బియ్యం అక్రమ దందా..!

## చోద్యం చూస్తున్న పౌర సరఫరా శాఖ అధికారులు

ఒంగోలు మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి. అధికార పార్టీ నాయకులు రెండు భాగాలుగా పంచుకుని మరీ ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. మద్దిపాడు మండలం గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్లోని ప్రైవేటు రైసుమిల్లుకి ఈ రేషన్ బియ్యం తరలించడం జరుగుతున్నది. ఇంత పెద్ద ఎత్తున రేషను బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నా సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉన్నారు. పైగా ఈ అక్రమ రేషను బియ్యం రవాణా మండల డీటీల సహకారంతోనే జరుగుతుండడం విశేషం. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని ఉన్న ప్రభుత్వ చౌక ధర రేషను షాపులలో ఎక్కువ శాతం అధికార పార్టీకి చెందిన వారి ఆధీనంలోనే కొనసాగుతున్నాయి. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీకి సంబంధించిన వ్యక్తులే ఈ రేషను షాపులు నిర్వహించడం పరిపాటి. గతంలో అధికారంలో ఉన్న పార్టీలో పనిచేసినవారు రేషను షాపులు నిర్వహిస్తే వారిని తమ ఆధీనంలో తెచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తారు అలాగే వీరి మాట వినకపోతే తనిఖీలు నిర్వహింపజేసి మరీ షాపులు ఈ నిర్వహిస్తున్న వారిపై కేసు నమోదుచేసి మరీ ఈ షాపులను తమ ఆధీనంలోకి తెచ్చుకుంటారు. అలాగే పట్టణ పరిసరాల్లో ఉన్న రేషను షాపుల్లో సగ భాగం నగర పార్టీ బాధ్యులకి మిగిలినవి ఒంగోలు నగరంలో బాగా పేరున్న నాయకులకి. వీరికి తోడు బడా బడా నాయకులు ఆధ్వర్యంలో రేషను షాపుల నిర్వాహకులను ముందస్తుగా డబ్బులు ఇచ్చి వారి ద్వారా ప్రభుత్వానికి చెల్లించి డిడి తీయించి వచ్చిన రేషనును రేషను కార్డు ద్వారా షాపు నిర్వాహకుడితో కేజీ పది రూపాయల చొప్పున కొనుగోలు చేసి వాటిని పన్నెండు రూపాయల చొప్పున షాపు నిర్వహిస్తూ ఇవ్వటం జరుగుతుంది. తరువాత ఈ రైసుని బాయిల్ చేసి సన్నరకం బియ్యంగా మార్చడానికి అర్ధరాత్రి దాటిన తరువాత సమయంలో తమ అనుచరులతో ఈ రేషను బియ్యాన్ని ప్రైవేటు రైసుమిల్లులకు తరలిస్తారు. తరలించిన బియ్యాన్ని బాయిల్ చేసి మరలా కొత్తగా ప్యాకింగ్ చేసి ప్రైవేటు వ్యక్తులతో ఒప్పందాలు చేసుకుని ఈ బియ్యాన్ని కేజీ ఇరవై అయిదు రూపాయలు చొప్పున రాష్ట్రంలోని కాకినాడ, తిరుపతి, వైజాగ్, నెల్లూరు, కడప పరిసర ప్రాంతాలకు తరలించి ఈ విధమైన అక్రమ సంపాదనకు వీళ్ళు పాల్పడుతున్నారు. అలాగే కరోనా మహమ్మారి పుణ్యమాని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యాన్ని కూడా రైసు స్టాకు గోదాం నుండి నేరుగా వారు నిర్వహిస్తున్న మిల్లర్లకు తరలించి అదే బియ్యాన్ని ప్రతినెల మొదటి తారీకు ఇచ్చే రేషను పంపిణీలో భాగంగా మరలా అవే రైసుమిల్లు నుండి ఆ బియ్యాన్ని షాపులకు తరలించి వ్యాపారం నిర్వహిస్తున్నారు. దీనికి మండలాల్లో పనిచేసే డీటీల సహకారంతో గ్రామాల నుంచి రాత్రి సమయంలో బియ్యం తరలిస్తున్నారు. ఇంత తంతు జరుగుతున్నా విజిలెన్స్ పోలీసులు కన్నెత్తి చూడకపోవడంతో పాటు అక్రమ రేషను బియ్యం తరలింపుపై కఠిన చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అయితే తాజాగా ఈ రేషను బియ్యం అక్రమ వ్యాపారులు ఒంగోలు నియోజకవర్గంలోని కొత్తపట్నం మండలంలో గల ఈతముక్కల అల్లూరు, మద్దిపాడు మండలం గ్రోత్ సెంటరుతో పాటు నాగులుప్పలపాడులోని పలు ప్రాంతాలలో రైసు మిల్లులు అద్దెకు తీసుకుని అక్రమ బియ్యం మాఫియా చేస్తున్నారు. గతంలో నాగులుప్పలపాడు మండలంలో ఒక రైసుమిల్లులో భారీగా రేషన్ బియ్యం పట్టుబడిన దానిపై కేసు నమోదు చేయడం తప్ప రైసుమిల్లుని సీజ్ చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం అదే రైసుమిల్లు రేషన్ బియ్యం యదేచ్ఛగా తరలిస్తున్నారు. జిల్లాలోని చిన్నగంజాం, ఇంకొల్లు, సంతనూతలపాడు, మద్దిపాడు, టంగుటూరు, కొత్తపట్నం, చీమకుర్తి, అద్దంకితో పాటు పలు ప్రాంతాలలో కొనుగోలు చేసిన రేషను బియ్యం అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు రైసుమిల్లర్లకు తరలిస్తూ కోట్లలో డబ్బు సంపాదిస్తున్నారు. జిల్లాలోని పౌర సరఫరా అధికారి మాత్రం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ఆధారంగా కొన్ని ప్రైవేటు రైసు మిల్లు టెండర్ వేసే వాటి ద్వారా రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యమును సంబంధిత రైసు మిల్లర్లకు తరలించి వాటిని పాలిష్ పట్టించి అవసరమైన సమయంలో వాటిని విక్రయించడం జరుగుతుంది. జిల్లాలోని పౌర సరఫరా గోదాం మేనేజర్ నుంచి మండలస్థాయి డీటీలు వరకు మర్చిపోయారని ఇట్టే చెప్పొచ్చు. రాత్రిపూట అక్రమంగా తరలిస్తున్న రేషను వాహనాలను ఈ అధికారి అయిన పట్టుకున్నారా అంతే వెంటనే అధికారపార్టీ నేతలు ఫోను చేసి మేము చెప్పింది మీరు వినాలి అంతేగాని అధికారపార్టీ నేతలు చెప్పమన్నారు అంతే ఆ అధికారి భయపడి అక్రమ రేషన్ బియ్యం తరలిస్తున్న ఇదే వాహనంలో నూకలు రవాణా చేస్తున్నట్లు రిపోర్టు తయారు చేస్తారు. ప్రతిరోజు రాత్రి పన్నెండు గంటల సమయంలో లారీలు, ఆటోలు, మినీ వ్యాన్లలో ఈ రేషన్ బియ్యం తరలిస్తున్నా అధికారులు ఏమి చేయలేని పరిస్థితి. కొంతమంది పోలీసులు అధికార పార్టీ నాయకులు అండదండల వల్ల పోస్టింగులు ఇప్పించుకుని అసలు మాకేం సంబంధం లేదన్న వ్యవహార శైలిలో ఉన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో రేషన్ బియ్యం అక్రమ తరలింపు జరుగుతున్న పోలీసులు తనిఖీ చేసి కేసులు నమోదు చేసిన పాపాన పోలేదు. పోలీసులు రేషను అక్రమ రవాణాదారులకు వ్యతిరేకంగా చేస్తే వెంటనే వారిని సంబంధిత పోలీసు స్టేషను నుండి మరో ప్రాంతానికి బదిలీ చేస్తారని భయం ఏర్పడింది. దీనిపై జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా జిల్లా అధికారులను పోలీసులు అధికారులు విజిలెన్స్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాత్రి పూట అక్రమంగా తరలిస్తున్న మాఫియా దారులుపై బిల్లు రేషను డీలర్లపై రేషను డీలర్ నిర్వహణపై తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## వైఎస్సార్సీపీ నేతల తిరుగుబావుటా



కొండపి మార్చి 25 ప్రజాపాలన ప్రతినిధి. ప్రకాశంజిల్లా కొండపి నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టరు మాదాసి వెంకయ్యపై సొంతపార్టీ నేతలే తిరుగుబాటుకి దిగారు. మాదాసి వెంకయ్యకు వ్యతిరేకంగా కొండపిలోని ఓ అతిధి గృహంలో నియోజకవర్గ పరిధిలోని మండల ఇంచార్జిలు సమావేశం అయ్యారు. ఇంచార్జి మాదాసి వెంకయ్య పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటంతో పాటు ప్రతీపనుల్లో పర్సెంటేజీలు వసూలు చేస్తున్నారంటూ వారు ఆరోపించారు. నియోజకవర్గంలో తమ మాటకు విలువ ఇవ్వకుండా తమ అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా పార్టీ తరపున ఏ కార్యక్రమం నిర్వహించినా తమకు కనీస సమాచారం ఇవ్వడంలేదంటూ వారు మాదాసి వెంకయ్యపై తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా స్థానికంగా జరిగే కార్యక్రమాల వేసే ప్లెక్సీల్లో ఎంపీపీల ఫోటోలు కూడా వేయకుండా వివక్ష చూపుతూ తమని అగౌరవ పరుస్తున్నారని వారు మండిపడ్డారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మాదాసి వెంకయ్యను ఇంచార్జి భాధ్యతలనుండి తప్పించేలా అధిష్టానం వద్దకు వెళ్లాలని మండల ఇంచార్జిలు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. త్వరలో మరోసారి భారీ ఎత్తున కార్యకర్తలు, ముఖ్య నాయకులు మండల ఇంచార్జులంతా కలిసి నిర్ణయం తీసుకున్న అనంతరం కార్యాచరణ ప్రకటించాలని కొండపి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల ఇంచార్జిలు నిర్ణయం తీసుకున్నారు. అలాగే మాదాసి వెంకయ్య ఒంటెద్దు పోకడలపై మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మందలించినా ఆయనలో మార్పురాలేదంటూ స్థానిక వైసీపీ నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వైఎస్సార్సీపీని రెండు వర్గాలు చీల్చి నాశనం చేస్తున్నాడంటూ వైఎస్సార్సీపీ నేతలు ఆరోపించారు. పార్టీ ఆవిర్భావం నాటి నుండి జెండాలు మోస్తూ పార్టీకోసం ఆస్తులు పోగొట్టుకున్న తమకు ప్రస్తుతం నియోజకవర్గ పరిస్థితి చూస్తే ఆవేదన కలుగుతుందన్న నాయకులు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



ఒంగోలు మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి: ఆర్ఎస్సెస్ నేతృత్వ బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమిత్ షాల ఆధ్వర్యంలో అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిదేళ్లలో కార్మికవర్గంపై కత్తికట్టి దాడి చేస్తున్నదని ప్రకాశంజిల్లాలోని పలు ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కార్మిక, జాతి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 28, 29 తేదీలలో దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలులోని జిల్లా సీపీఐ కార్యాలయం మల్లయ్యలింగం భవన్లో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలోని ప్రజల రక్తమాంసాలతో నిర్మించుకున్న కోటాను కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వరంగ సంస్థలైన విశాఖ ఉక్కుతో పాటు బ్యాంకులు, ఇన్సూరెన్సులు, రైల్వేలు, విమానాలు, విద్యుత్తు, రక్షణ, ఆయిల్ రంగాలను ధ్వంసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అవసరాల ప్రాతిపదికన ప్రతి ఒక్క కార్మికునికి 26 వేల రూపాయల వేతనం అమలు చేయాలని, ఏకపక్షంగా ఆమోదించిన లేబరు కోడ్ లను పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని అలాగే విశాఖ ఉక్కు పరిశ్రమతో పాటు ఏ ప్రభుత్వరంగ సంస్థ, పరిశ్రమలను ప్రైవేటీకరించరాదని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు రామచంద్రరావు, పీకే రాజేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పీవీఆర్ చౌదరితో పాటు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేతి వెంకన్న స్వామి తిరుణాలల్లో పోటెత్తిన భక్తులు



రాజుపాలెం:(దేవరంపాడు )., ప్రజా పాలన :మండలంలోని దేవరంపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ నేతి వెంకన్న స్వామి వారి 4 శనివారం తిరునాళ్ల వేడుకలలో శాసనసభ్యులు అంబటి రాంబాబు తో పాటు అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్, అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్, సత్తెనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకన్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణ ను పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన అభివృద్ధి పనులను శాసనసభ్యులకు అంబటి వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ఆలయ అభివృద్ధికి సహకరిస్తారన్నారని అంబటి పేర్కొన్నారు. అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ కోటి రూపాయల నిధులు మంజూరు చేశారని వివరించారు. ట్రస్ట్ ఏర్పాటు చేసి నిధులు పారదర్శకంగా అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నామన్నారు. స్నాన ఘాట్ లను, తలనీల కేంద్రాన్న అనంతరం భక్తులతో కలిసి స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి బ్రహ్మయ్య, ఈవో శ్రీనివాస్ రెడ్డి, సత్తెనపల్లి రాజుపాలెం, కన్వీనర్ ఏపూర్ శ్రీను మర్రి సుబ్బారెడ్డి పులి బండ్ల సాంబయ్య బాస్ లింగారెడ్డి తోట మోహన్ రా పులి బండ్ల అశోక్ ఆదినారాయణ నకరికల్లు మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

## విశిష్ట సేవకు ఆత్మీయ వీడ్కోలు



ఒంగోలు మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి. అందరికీ సూచనలు సలహాలు చిన్నా పెద్దా అందరితో మమేకం అయ్యి భాధ్యతలు నిర్వహించిన ఆ ఆత్మీయ ఉద్యోగికి ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రకాశంజిల్లా సంతనూతలపాడు మండల పరిధిలోని పేర్నమిట్ట గ్రామ రెవెన్యూ అధికారిగా తన పరిధిలోని ప్రజలకు విశిష్టమైన సేవలను అందించి పేర్నమిట్ట గ్రామ ప్రజలతో పాటు స్థానిక వైఎస్సార్సీపీ, ఇతర పార్టీల నాయకుల మన్ననలు పొంది జిల్లా కేంద్రమయిన ఒంగోలులోని రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పదోన్నతి పొందిన వాడా మనోహర్ రెడ్డికి పేర్నమిట్ట గ్రామంలోని ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులతో పాటు సంతనూతలపాడు మండల తహశీల్దార్ కార్యాలయ పరిధిలోని గ్రామ రెవిన్యూ అధికారులు, సిబ్బంది వాడా మనోహర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డితో పాటు పనిచేసే ఉద్యోగులతో పాటు సచివాలయ ఉద్యోగులు, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులతో పాటు పేర్నమిట్ట గ్రామ ప్రజలు మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరంలోని 41వ వార్డులో ఏర్పాటు చేసిన సన్మాన సభలో వీఆర్వో మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాను పేర్నమిట్ట గ్రామ పరిధిలో పనిచేసిన ఈ కాలంలో సచివాలయ ఉద్యోగులు, పేర్నమిట్ట, ఒంగోలు నగరంలోని వైఎస్సార్సీపీ నాయకులతో పాటు పేర్నమిట్ట గ్రామ ప్రజలు అందించిన సహకారం మరువలేనిదని, నన్ను వారంతా ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారని తెలిపారు. జిల్లా కేంద్రమయిన ఒంగోలులోని రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పదోన్నతిపై వెళ్తున్నప్పటికీ గతంలో ఇక్కడ నేను గ్రామ రెవిన్యూ అధికారిగా పనిచేసిన సమయం తాను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని సంతృప్తినిచ్చిందని మనోహర్ రెడ్డి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బి. రామానాయుడు, వైఎస్సార్సీపీ నాయకులు, ఒంగోలు నగర పాలక సంస్థ ప్రత్యేక ఆహ్వానితులు వర్దు శేషయ్య, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ గాంధీ, వీఆర్వో సుధాకరరావుతో పాటు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు కూడా పాల్గొన్నారు.

## సుహ్నీ ముస్లింలారా మేల్కోండి- అల్తాఫ్ బాబా పిలుపు



నెల్లూరు,ప్రజాపాలన ప్రతినిధి : అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర కో -కన్వీనర్ అల్తాఫ్ బాబా రాష్ట్ర వ్యాప్తంగా దర్గాల పర్యటనలు ప్రారంభించారు. ఇందులో భాగంగా శనివారం నాడు నెల్లూరు పట్టణంలోని హజరత్ బారా షహిద్ ఔలియా (రొట్టెల పండుగ)దర్గా ను సందర్శించారు.ఎపి మషాయిక్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మష్కూర్ బాబా దర్గా పిఠాదిపతులు గురువర్యులు సాని సాహెబ్ ఖిబ్లా అల్తాఫ్ బాబా ను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. దర్గా ఆస్థానలో తమ పోరాటానికి ఆవులియాల మద్దతు లభించాలని, వారి సేవ కోసం చేస్తున్న పోరాటం ఇదని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి దర్గాల పీఠాధిపతులు, సున్ని ముస్లింలు మేల్కొన్నలని, తమ హక్కులను తామే సాధించుకోవాలని, వక్ఫ్ బోర్డు అనేది కేవలం సున్నీలకు సంబంధించిన వ్యవహారమని, అందులో వేరే వారి జోక్యం అనవసరం అన్నారు. సున్నీ ముస్లిం లకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని, ఇందులో భాగంగా అందరినీ చైతన్యపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దర్గాల పర్యటన ప్రారంభించామని తెలిపారు. ఇక నుండి ప్రతి నెలా, ప్రతి జిల్లాలో, మషాయిక్ బోర్డ్ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైఫుద్దీన్ సాహెబ్ , సాని సాహెబ్ , జుబేర్ సాహెబ్ , అరిఫ్ , మరియు ఇతర సూఫీ మత గురువులు పాల్గొన్నారు.

## మిస్బా ఆత్మహత్య దారుణం



ఒంగోలు మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి. భయపెట్టి అకారణంగా స్కూలు యాజమాన్యం టీసి ఇవ్వడం వల్లనే మనస్తాపం చెంది చిత్తూరుజిల్లాలో ముస్లిం మైనారిటీకి చెందిన పదోతరగతి చదువుతున్న మిస్బా అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నదని ఒంగోలు పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ అన్నారు. ప్రకాశంజిల్లా ఒంగోలులో రావుల పద్మజ మీడియాతో మాట్లాడుతూ మిస్బా మృతి తన మనసుని ఎంతో కలిశి వేసిందని, చదువు డబ్బున్న వాడి హక్కా లేక వైఎస్సార్సీపీ వాళ్ళ సొత్తా అని పద్మజ ప్రశ్నించారు. ఎవరో పూజిత అనే అమ్మాయి బయపెడితే అవన్నీ తట్టుకుని ముందుకు వెళితే సరే లేకుంటే ఇంకో స్కూల్లో చేరాలి కానీ అలా కాకుండా బాగా చదవని పిల్లలున్న స్కూలుకి వెళ్లి అక్కడ మొదటి ర్యాంకు తెచ్చుకోవాలే కానీ ఇలా ఆత్మహత్యకు పాల్పడడం సరైనది కాదని పద్మజ అన్నారు. అలాగే మిస్బాను భయపెట్టిన పూజిత అనే విద్యార్థిని తన తండ్రి వైఎస్సార్సీపీ నాయకుడని మరీ బెదిరింపులకు పాల్పడడం దారుణమని పద్మజ తెలిపారు. మేము ఏమి చేస్తే అదే చెల్లుతుందని ఆలోచనతో వైఎస్సార్సీపీ నాయకులు ఉన్నారని, మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక నియంతృత్వంలో ఉన్నామా అని వైఎస్సార్సీపీ నేతలను పద్మజ ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇటువంటి సంఘటనలు ప్రతి ఇంటి గడప తొక్కవచ్చని ఇది రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిదని కాబట్టి ప్రతిఒక్కరూ ఇటువంటి సంఘటనల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పద్మజ తెలిపారు. మిస్బా మృతి తరువాత తను చదివే పాఠశాల ప్రిన్సిపాల్ ని అయితే సస్పెండ్ చేశారు కానీ మిస్బా ప్రాణం మాత్రం తీసుకు రాగలరారా అని పోలీసులను ప్రశ్నించారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన రాష్ట్ర ఎంఈవో సంఘ అధ్యక్షులు ఆదూరి వెంకటరత్నం




విజయవాడ మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి: భారత వర్చువల్ యూనివర్సిటీ వారు ఆంధ్ర రాష్ట్ర ఎం ఈ ఓ ల సంఘ అధ్యక్షులు ఆదూరి వెంకటరత్నానికి ఉత్తమ సేవలు అందించినందుకు గాను గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆదూరి వెంకటరత్నం ఆయన అభిప్రాయాలను మీడియాతో పంచుకుంటూ ఈ గౌరవ డాక్టరేటు ఇవ్వటం ద్వారా తనకు ఎక్కువ బాధ్యత పెరిగిందని వారన్నారు.

## సి పి ఎస్ రద్దు పై రౌండ్ టేబుల్ సమావేశం




సత్తెనపల్లి ప్రజాపాలన : ఎస్టియు సిపిఐ ఆఫీసులో ఏర్పాటు సి పి ఎస్ రద్దు పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడింది ఈ సమావేశంలో లో సత్తెనపల్లి రాజుపాలెం ముప్పాళ్ళ బెల్లంకొండ క్రోసూరు అచ్చంపేట మండలాలకు సంబంధించిన %ాఖ% నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ ఎన్ సుభాని గారు హాజరయ్యారు. %జూా% మహమ్మారిని పారద్రోలటానికి ఎస్ టి యు కంకణం కట్టుకుందని ఈ జాడ్యాన్ని కలసికట్టుగా అందరూ కలిసి ఉద్యమం లో పాల్గొని ది 27 3 2022 ఆదివారం గుంటూరులో జరిగే ర్యాలీలో వందలాదిగా పాల్గొనాలని ఈ సమావేశానికి హాజరైన నాయకులందరూ అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి. సత్తెనపల్లి నియోజకవర్గం. అధ్యక్షులు. కంబాల శ్రీనివాస్ ఎస్ టి యు.జిల్లా కార్యదర్శి. పి నాగ వేణు.సత్తనపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ ఎం రెహమాన్ కే సురేష్ భాను మూర్తి రాఘవ పురుషోత్తం రామారావు సాల్మన్ రాజు కె వి వి కిషోర్ గంగయ్య రవి గోవర్ధన్ ఆంటోని బషీర్తదితరులు పాల్గొన్నారు.

## తంగిరాల మేరీ సంస్మరణ సభలో ఎమ్మెల్యే మొండితోక జగన్




కంచికచర్ల మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లో తంగిరాల మేరి సంస్మరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుపాల్గొని ఆ మె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వాయిస్ సంపాదకులు తంగిరాల సోని తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వాహనాలు వేలం నిర్వహణ:స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సి ఐ కాత్యాయిని



కంచికచర్ల,మార్చి 26(ప్రజాపాలన ప్రతినిధి) ప్రోహిబిష న్ మరియు ఎక్సైజ్ కేసులో పట్టుబడిన వాహనాల ను వేలం నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ కాత్యాయని పేర్కొన్నారు. మండల కేం ద్రమైన కంచికచర్ల గ్రామంలో జుజ్జురు రోడ్ లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం నందు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కేసులో పట్టుబడిన వాహనాలకు మంగళవారం ఉదయం 8 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ కాత్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కాత్యాయిని మాట్లాడుతూ..వేలంలో పాల్గొనదలచిన వారు ఆ రోజు ఉదయం 7 గంటలకు జుజ్జూరు రోడ్డు లో గల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయం వద్ద ఆధార్ కార్డు ప్రూఫ్ తో తమ పేర్లు ధరావత్ కట్టి నమోదు చేయించుకోవాలన్నారు. వేలం నిర్వహించే వాహనాలు, కార్లు 2, ద్విచక్ర వాహనాలు 3 మొత్తం 5 గా తెలిపారు. వేలం లో పాల్గొన్నవారు కారుకు ఐదు వేల రూపాయలు, ద్విచక్ర వాహనానికి రెండు వేల రూపాయలు ధరావతు చెల్లించాలని, వేలంలో వాహ నాలు పాడకపోతే ధరావత్ కట్టిన డబ్బును తిరిగి చెల్లిస్తామని అన్నారు. వేలంలో వాహనాలు పాడుకు న్న వారు అదనంగా 18 శాతం జిఎస్టి చెల్లించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కావున ఆసక్తి క లవారు మంగళవారం ఉదయం నిర్వహించే వేలంలో పాల్గొనగలరని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ కా త్యాయని పేర్కొన్నారు.

## మంత్రి వర్గంలో బెర్తు కోసం భజనలు

విజయవాడ, మార్చి 26, :ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ను పునర్వ్యవస్థీకరిస్తానని సీఎం వైఎస్ జగన్ అన్నప్పటి నుంచీ ఆశావహుల భజన అవధులు దాటేస్తోంది. జగన్ ను పొడడంతోనే సరిపెట్టుకోకుండా ప్రతిపక్ష నేతలపై అవాకులు చెవాకులు మాట్లాడడానికి కూడా వారు వెనకాడడం లేదు. అసెంబ్లీ వేదికగా కూడా ఈ భజన బృందం తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తోంది. జగన్ ను పొగిడే విషయం యతి ప్రాసల్ని, ఉపమానాల్ని, సామెతలను కూడా వాడేస్తుండడం విశేషం. ఇలాంటి చర్యలన్నీ ఎలాగైనా జగన్ దృష్టిని ఆకర్షించి, కొత్త కేబినెట్ లో బెర్త్ కొట్టేయాలనే ప్రణాళిక ప్రకారమే వారంతా పొగడ్తలు, తెగడ్తలతో రెచ్చిపోతున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా రోజా మాట్లాడారు. ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల చివరి రోజు శుక్రవారం సభలో నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా చేసిన వ్యాఖ్యలు జగన్ రెడ్డిని ఎంతగా పొగిడితే అంత లాభం అనే ధోరణిలో కొనసాగాయని అర్థమవుతోందంటున్నారు. టీడీపీ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 'అఖండ' అయితే.. ఆయన బావ, వియ్యంకుడు, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడ్ని 'అనకొండ' అని, చంద్రబాబు కుమారుడు, ఎమ్మెల్సీ నారా లోకేష్ ను 'పప్పుండ' అంటూ అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యానించడం పట్ల టీడీపీ వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్ ను విమర్శించడంతో ఆగని రోజా జగన్ ను ఏకంగా 'బంగారుకొండ' పోల్చారు. ఆ ముగ్గురూ బంగారుకొండ జగన్ ను ఢీకొనడా సాధ్యం కాదనేది రోజా యతి ప్రాసల ప్రసంగం.మరో అడుగు ముందుకేసిన రోజా.. సుపరిపాలనలో జగన్ ఫేమస్ అంటూ భజన చేయడం అందర్నీ ఆకర్షించింది. అక్కడితో ఆపకుండా ఏకంగా దేవుళ్లు, దేవతలతో సమానంగా జగన్ ను పోల్చడంపై సర్వత్రా విమర్శలకు తావిచ్చినట్లయింది. తిరుపతిలో వెంకన్న ఫేమస్ అయితే.. బెజవాడలో కనకదుర్గమ్మ ఫేమస్.. విశాఖపట్నంలో సింహాద్రి అప్పన్న ఫేమస్.. సుపరిపాలనలో జగన్ ఫేమస్ అని ఆమె పొగడాన్ని చూస్తూ అందరూ అవాక్కవుతున్నారు. అంతేకాదట.. గన్ పట్టుకున్న వందమంది పనికిరాని వాళ్ల కంటే గన్ లాంటి ఒక్క జగన్ చాలంటూ కొనియాడడం గమనార్హం.నిజానికి మంత్రి పదవి దక్కించుకోవాలని రోజా ఎన్నాళ్లుగానో ఎదురుతెన్నులు చూస్తున్నారు. తీరా మంత్రివర్గ విస్తరణ చేస్తామని సీఎం జగన్ అన్నప్పటి నుంచి ఆమెకు పోటీగా విడదల రజనీ బరిలోకి వచ్చారు. దీంతో రోజా ఆశలు గల్లంతయ్యే ప్రమాదం ముంచుకొచ్చేలా ఉందంటున్నారు. సామాజిక సమీకరణాలు, జిల్లాల సర్దుబాట్లు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటే రోజాకు కేబెనెట్ బెర్త్ దక్కడం కాస్త కష్టమే అంటున్నారు. అయినప్పటికీ చివరి ప్రయత్నాల్లో భాగంగానే రోజా జగన్ ను ఓ రేంజ్ లో అసెంబ్లీ వేదికను ఉపయోగించుకున్నారంటున్నారు. మొదటి నుంచీ రోజా మంత్రి పదవిపై కన్నేశారు. దేవుడిచ్చిన అన్న జగన్ అంటూ ఏ సందర్భం వచ్చినా రోజా చెప్పుకుంటూనే ఉంటారు. అలాంటి దేవుడిచ్చిన అన్న మాత్రం ఎందుకో మంత్రి పదవి మాత్రం ఆమెకు రుచి చూపించడం లేదనే అనుమానాలు పలువురిలో వస్తుండడం గమనార్హం. కేవలం ఏపీఐఐసీ చైర్మన్ పదవితోనే రోజాకు సరిపెట్టడం వెనుక ఏమైనా రహస్యం ఉందా? విశేషం ఉందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయిరోజాకు హోంమంత్రి పదవిని జగన్ ఈసారి కట్టబెడతారంటూ సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. అందువల్లో ఏమో ప్రస్తుత హోంమంత్రి మేకతోటి సుచరిత అలికిడి కొద్దిగా తగ్గిపోయినట్లు కనిపిస్తోందంటున్నారు. విడదల రజనీ నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకుని, పొగడ్తలతోనైనా ఈసారి రోజా మంత్రి పదవి దక్కించుకుంటారో లేదో కేవలం కొద్ది రోజుల్లోనే తేలిపోతుంది.

## భోపాల్ లో వింత ప్రేమ కథ

భోపాల్, మార్చి 26, :వేర్వేరు కులాల వారు... వేర్వేరు మతాలకు చెందిన వారు ప్రేమించుకోవడం.. పెళ్లి చేసుకోవడం చూశాం. ఆఖరికి ఒకే లింగానికి చెందిన వారు, లింగ మార్పిడి చేసుకున్న వ్యక్తులు పెళ్లిళ్లు చేసుకోవడం కూడా చూశాం. అలాంటి వారు.. వారి వివాహాన్ని చట్టబద్ధం చేసుకోవడానికి కోర్టులను ఆశ్రయించిన ఘటనలు ఉన్నాయి. వీటికి భిన్నంగా మధ్యప్రదేశ్‌లో ఓ వింత ప్రేమ కథ వెలుగులోకి వచ్చింది. పైగా వారిద్దరు పెళ్లి చేసుకోవడానికి కాదు.. తమ ప్రేమను నిలబెట్టుకోవడానికి ఫైట్ చేస్తున్నారు.మొరెనా జిల్లాలో ఓ 28 ఏళ్ల యువకుడు, 67 ఏళ్ల మహిళ ప్రేమించుకున్నారు. నిజానికి ఇద్దరికి రెండు జనరేషన్‌ల గ్యాప్ ఉంది. అయినా వారి మధ్య ప్రేమ చిగురించింది. కైలారస్ ప్రాంతంలో ఉండే యువకుడు భోలుగా, మహిళ రాంకలి ఇద్దరు ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు.. కానీ వారికి పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదు. దాంతో ఇద్దరు సహజీవనం చేస్తున్నారు.అయితే వారి సహజీవనాన్ని ధ్రువీకరించుకోవడానికి ఇద్దరు కోర్టుకు వెళ్లారు. వారి లివ్ ఇన్ రిలేషన్ షిప్‌ను డాక్యుమెంట్ నోటరీ చేయించుకోవడానికి గ్వాలియర్ జిల్లా కోర్టుకు కలసి వెళ్లారు.

## వైసిపి ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలి

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ**



నరసరావుపేట.మార్చి 26. ప్రజాపాలన ప్రతినిధి :వైసిపి ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.పట్టణంలో 32వ వార్డులో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పర్యటించారు.వార్డుకు విచ్చేసిన ఆయనకు వార్డు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పరిపాలన పై ప్రజలలో వ్యతిరేకత పెరిగిపోతుందని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం కుంటు పడ్డాయని ఆరోపించారు.మూడు రాజధానులకు వ్యతిరేకంగా హైకోర్టులో తీర్పు ఇచ్చిన జగన్ లో మార్పు రాలేదని అన్నారు. మూడు రాజధానులకు కట్టుబడి ఉంటామని చెప్పడం కోర్టు తీర్పును ధిక్కరించడమేనని అన్నారు.రాష్ట్ర ప్రజలు టీడీపీ పాలన కొరకు ఎదురు చూస్తున్నారని అన్నారు.రానున్నది టిడిపి ప్రభుత్వమేనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నెల 29న టీడీపీ 40వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ కార్యాలయం నుండి రావిపాడు గ్రామంలోని ఎన్.టి.ఆర్.విగ్రహం వరకు పసుపు దళ పాదయాత్ర జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు సాక్షి మీడియా జర్నలిస్ట్ మద్దిరాల వెంకటేశ్వరావు తన 58వ జన్మదినోత్సవాన్ని స్నేహా రైట్స్ అనాథ పిల్లల మధ్య శనివారం జరుపుకున్నారు



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 26: కృష్ణాజిల్లా నూజివీడు పట్టణంలో గత 30 సంవత్సరాలుగా వివిధ పత్రికలు,పలు మీడియా సంస్థల్లో పనిచేశారు. అజాతశత్రువు కావడంతో పాత్రికేయ రంగంలో సీనియర్ జర్నలిస్టుగా ఉన్న వెంకటేశ్వరరావుకు పలువురు మీడియా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని వారిని వారి కుటుంబాన్ని ఎల్లవేళలా దేవుడు ఆశీర్వదించాలని ప్రతి ఒక్కరూ కోరుకున్నారు.మీడియా రంగంలో మరిన్ని సేవలు అందిస్తూ ఇంకా సంతోషంగా కొన సాగాలని కోరుకుందాం...

## నవ్వుతూ చెబితే నేరం కాదు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగాల ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ సీపీఎం నేత బృందాకారత్ చేసిన విజ్ఞప్తిని దిగువ కోర్టు కొట్టివేసింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. కేసును విచారించిన జస్టిస్ చంద్రధారి సింగ్.. "అవి ఎన్నికల ప్రసంగాలా? అది ఎన్నికల ప్రసంగమా? లేదంటే సాధారణ సమయమా? ఎన్నికల సమయంలో ఏదైనా స్పీచ్ ఇచ్చి ఉంటే, అది వేరే విషయం. కానీ, సాధారణ సమయంలో ఇచ్చి ఉంటే అది ప్రేరేపించడమే అవుతుంది. ఇక, ఎన్నికల సమయంలో రాజకీయాల కోసం నాయకులు ఎన్నెన్నో చెబుతుంటారు. అది కూడా తప్పే. అయితే, ఇక్కడ నేరాన్ని చట్టం కోణంలోంచి చూడాల్సి ఉంటుంది" అని పేర్కొన్నారు.అలా కాకుంటే ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులపై వేలాది ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. "మీరు ఏదైనా చిరునవ్వుతో మాట్లాడితే నేరం కాదు. కానీ అభ్యంతరకరంగా మాట్లాడితేనే నేరం అవుతుంది. కాబట్టి సమన్వయం అవసరం. లేదంటే ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులందరిపైనా 1000 ఎఫ్ఐఆర్‌లు నమోదవుతాయి" అని ధర్మాసనం వివరించింది.

మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, ఇక్కడ మనకు మాట్లాడే హక్కు ఉందని కోర్టు పేర్కొంది. ఆ ప్రసంగం ఎప్పుడు? ఏ సమయంలో జరిగింది? దాని ఉద్దేశం ఏమిటి? ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశమా? లేదంటే నేరం చేసేందుకు ప్రజలను ప్రేరేపించేందుకు చేసినదా? అనేది తెలుసుకోవాలని బెంచ్ పేర్కొంది."యే లోగ్ ఆప్‌కే ఘరోం మే ఘుసేంగే ఆప్‌కీ బేటీయోం కో ఉఠాయేంగే అవుర్ ఉన్‌కో రేప్ కరేంగే" అంటూ వర్మ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి 'యే లోగ్' అనే పదం ఎవరిని సూచిస్తుందని, అది నిర్దిష్ట సామాజిక వర్గాన్ని సూచిస్తుందని పిటిషనర్ ఎలా అనుకుంటారని కోర్టు ప్రశ్నించింది. బదులుగా పిటిషనర్ తరపు న్యాయవాది ఆదిత్ పూజారి మాట్లాడుతూ.. అది షహీన్‌బాగ్ ఘటనను ఉద్దేశించి చేసినదని కోర్టుకు తెలిపారు. కాగా, వాదోపవాదాల అనంతరం కారత్ పిటిషన్‌పై కోర్టు తన తీర్పును రిజర్వులో ఉంచింది.

## మారుతున్న సత్తెనపల్లి రాజకీయాలు

గుంటూరు, మార్చి 26, :గుంటూరు జిల్లాలో రాజకీయంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన నియోజకవర్గం సత్తెనపల్లి. 2014లో కోడెల శివప్రసాదరావు, 2019లో అంబటి రాంబాబు ఇక్కడ ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన అనూహ్య పరిణామాలతో సత్తెనపల్లిలో టీడీపీ ఇరకాటంలో పడింది. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి ఎవరో తేల్చలేని పరిస్థితి. కోడెల మరణంతో నియోజకవర్గ టీడీపీ రాజకీయాలు కలగూరగంపలా తయారయ్యాయి. జిల్లాలో రాజకీయంగా ఖాళీగా ఉన్న ప్రతి ఒక్కరూ సత్తెనపల్లి సీటు నాదంటే నాది అని కామెంట్ చేసుకోవడం కేడర్‌కు విసుగు పుట్టిస్తోందట. చేతిలో నాలుగు డబ్బులు ఉంటే చాలు రెండు కార్లు వేసుకుని తిరుగుతూ.. సత్తెనపల్లి సీటు నాకే ఫిక్స్ చేశారని చెప్పుకొంటున్నారు కొందరు నాయకులు. నాలుగురోజులు వాళ్లతో తిరుగుతున్న కేడర్ సైతం ఎటూ తేలని పంచాయితీ అని సైలెంట్ అయిపోతుందట.సత్తెనపల్లి టీడీపీ టికెట్‌ను ఆశించే నాయకులు ఎక్కువగానే ఉన్నారు. వారిలో మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు, రాయపాటి రంగబాబు, కోడెల శివరాం, నాగోతు శౌరయ్య తదితరులు ఉన్నారు. గడిచిన రెండు దశాబ్దాలుగా నియోజకవర్గంలోకి వైవీ తొంగి చూసింది లేదు. వైవీకి చెందిన విద్యాసంస్థల్లో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు జరిపారని.. ఒక దశలో పార్టీ మారిపోతారని ప్రచారం జరిగింది. కానీ.. సత్తెనపల్లి టికెట్ రేసులో తాను ఉన్నానని చెబుతూ.. నియోజకవర్గ పరిధిలో జరిగే శుభకార్యాలకు పిలిచిందే తడవుగా వెళ్లిపోతున్నారు. ఆయన హడావిడి చూసి కేడర్ అవాక్కవుతోంది.మాజీ ఎంపీ రాయపాటి సాంబశివరావు కుమారుడు రంగబాబు సైతం సత్తెనపల్లిపై ఆశలు పెట్టుకున్నారు. 2019లోనే ఈ సీటు కోసం రాయపాటి విశ్వప్రయత్నం చేశారు. కానీ టికెట్ దక్కకపోవడంతో ఈ దఫా తప్పకుండా అవకాశం ఇస్తారని అనుకుంటున్నారట. ఈసారి సాంబశివరావు ఓఖగా పోటీ చేయకపోవచ్చని అంటున్నారు. ఆయన పోటీలో లేకుండా కొడుక్కి సత్తెనపల్లి సీటు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టే ఛాన్స్ ఉంది.టికెట్ ఆశిస్తున్న వారిలో మరో నేత కోడెల శివరాం. కోడెల శివప్రసాదరావు కుమారుడిగా సత్తెనపల్లిలో పోటీ చేసే హక్కు తనదే అని నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు. అయితే 2014 నుంచి 2019 వరకు ఆయన చేసిన పనులే ఆయనకు ఇబ్బందిగా మారాయి. అవే ఇప్పుడు అడుగడుగునా అడ్డు తగులుతున్నాయి. కోడెల వారసుడిగా శివరామ్‌కు లైన్ క్లియరయ్యి ఉంటే ఈ సమస్యే వచ్చేది కాదు. ఆయన మీద ఉన్న ఆరోపణలను హైకమాండ్ సీరియస్‌గా తీసుకుని సీటు ఇవ్వదనే ప్రచారంతో చాలామంది క్యూ కడుతున్నారు.


## ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేసిన కార్మికులు




కంచికచర్ల మార్చి 26(ప్రజాపాలన ప్రతినిధి)ఈ నెల 28, 29 తేదీల్లో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సి ఐటియు మండల శాఖ అధ్యక్షుడు బెజ్జం భూషణం పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం చేయాలని కోరు తూ శనివారం కంచికచర్ల, పరిటాల, కీసర గ్రామాల్లో పర్యటించి ఆయా రంగాల కార్మికులకు కర పత్రాలు పంపిణీ చేశారు.అందులో భాగంగా సమ్మెలో పాల్గొం టున్నట్లు మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో క లిసి సమస్యలపై మండల విద్యాశాఖ అధికారికి స మ్మె నోటీసు అందజేశారు. ,కీసర, పరిటాల గ్రామపం చాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ యా గ్రామాల కార్యదర్శి కి కి సమ్మె నోటీసు అందజేశా రు.కంచికచర్ల లో ఆటో ,మోటార్ ట్రాన్స్పోర్ట్ ,చిరు వ్యాపారులకు, ఫ్లాట్ రిక్షా కార్మికులు తదితర యూని యన్లకు కరపత్రాలు విస్తృతంగా పంచుతూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రచారం చేపట్టారు.ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి భూషణం మా ట్లాడుతూమధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు బడ్జెట్లో కొరకు మౌలి క సదుపాయాలు కల్పించాలని అధిక ధరలు అదుపు చేయాలని,కార్మిక ఉద్యమాలపై దాడులను ఆపాలని, సంక్షేమ పథకాలు నిధులు కోత విదించరాదని,మార్చ్ 28 29 జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లు ఈ స మ్మెలో పాల్గొనాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభారాణి, సై దమ్మ,విజయలక్ష్మి,సావిత్రి ,వనజాక్షి ,నరసమ్మ తది తరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి జనసేనపార్టీ ఆఫీస్ ఇన్-చార్జిగా "బత్తుల కేశవ"

సత్తెనపలి ప్రజాపాలన :గుంటూరు జిల్లా, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ జనసేనపార్టీ కార్యాలయ ఇన్-చార్జిగా పట్టణానికి చెందిన బత్తుల కేశవను ఎంపిక చేయడం జరిగింది. స్థానిక జనసైనికుల సూచనలు, సలహాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు గారు ఈ ఎంపిక చేయడం జరిగింది. 28/03/2022 సోమవారం ఉదయం 10 గంటలకు సత్తెనపల్లి కార్యాలయములో బత్తుల కేశవ గారు బాధ్యతలు తీసుకోవటం జరుగుతుంది. అనంతరం వారికి నాయకులు, కార్యకర్తలతో అభినందన కార్యక్రమం జరుగును. కావున జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని బత్తుల కేశవకి అభినందనలు, ఆశీస్సులు ఇవ్వవలసినదిగా కోరటమైనది.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేడ్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేడ్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులమూడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన


సంపాదకీయం

ఆదివారం 27, మార్చి 2022

## అగ్ర రాజ్యాల భయంకర భ్రమలు

అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి వెనక్కి వెళ్లిపోయింది. 33 సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను దురాక్రమించింది. ప్రతి సందర్భంలోనూ ప్రజలు, నాయకులు అంతకు ముందటి దుస్సాహసం ఎంత విషాదభరితంగా, అవమానకరంగా ముగిసిందో మరచిపోయారు! అమెరికా రష్యాల 'అగ్రరాజ్య' అభిజాత్యాలకు సమస్త ప్రపంచమూ, ముఖ్యంగా వియత్నాం, అఫ్ఘానిస్తాన్, ఇరాక్, ఉక్రెయిన్‌లు భయానక మూల్యాన్ని చెల్లించాయి. 'వైషమ్యం, స్వార్థపరత్వం, కౌటిల్యం, ఈర్ష్యలు, స్పర్థలు, మాయలతో మారు పేర్లతో చరిత్ర గతిని' మళ్లీ నిర్దేశిస్తున్నాయి. పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించడమే ఇందుకొకతాజా తార్కాణం. 'తామే భువికధినాథులమని' అహంకరించే అగ్రరాజ్యాలు గతంలో పాల్పడిన సైనిక దుస్సాహసాల గురించి ఆలోచించేలా ఆ దురదృష్టకర ఘటన నన్ను పురిగొల్పింది. నాసొంత జీవిత కాలానికే పరిమితమయితే ఉక్రెయిన్‌పై యుద్ధం అగ్రరాజ్యాల నాలుగో దుస్సాహసం. వియత్నాం, ఇరాక్‌లో అమెరికాబీ అఫ్ఘానిస్తాన్ లో సోవియట్ యూనియన్ ఇటువంటి దుస్సాహసాలకే పాల్పడ్డాయి. ఆ మూడు సైనిక జోక్యాలు అంతిమంగా విఫలమయ్యాయి. దురాక్రమించుకున్న దేశంలో ప్రజలను మాటల్లో వర్ణింపశక్యంకాని బాధలకు లోను చేశాయి. దురాక్రమదారుని ప్రతిష్ఠ మంటగలిసింది. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర ప్రతికూల పర్యవసానాలకు ఆ దురాక్రమణలు దారితీశాయి. 1965లో అధ్యక్షుడు లిండన్ జాన్సన్ వియత్నాంలో అమెరికా జోక్యాన్ని మరింతగా విస్తృతం చేసినప్పుడు నేను బాలుడిని. ఆ యుద్ధం ఎలా సాగిందన్న విషయమై జ్ఞాపకాలు పెద్దగా లేనప్పటికీ, ఆ సమరం ఎలా ముగిసిందో నాకు ఇప్పటికీ బాగాగుర్తుంది. 1975 ఏప్రిల్‌లో నేను ఢిల్లీలో కళాశాల విద్యార్థిగా ఉన్నాను. సైగాన్ నుంచి అమెరికా సైనికులు ఎంత అవమానకరంగా నిష్క్రమించారో విపులంగా అభివర్ణించిన బిబిసి వార్తాకథనాలను నేను, నా మిత్రులు ఎనలేని ఆసక్తితో విన్నాం. అమెరికాకు జరిగిన పరాభవానికి తోటి ఆసియా దేశస్థులుగా ఎంతో ఆనందించాం. బంగ్లాదేశ్ సంక్షోభంలో వాషింగ్టన్, పాకిస్థాన్ సైనిక ప్రభుత్వ పక్షం వహించడం పట్ల మా నిరసన కూడా ఆ సంతోషానికి ఎంతైనా కారణమయింది. 1979 డిసెంబర్‌లో అఫ్ఘానిస్తాన్‌ను ఆనాటి సోవియట్ యూనియన్ ఆక్రమించుకుంది. అప్పుడు భారత ప్రధానిగా ఉన్న చరణ్‌సింగ్, మన జాతీయోద్యమ సంప్రదాయాల స్ఫూర్తితో సోవియట్ చర్యను తీవ్రంగా ఖండించారు. 1980 జనవరిలో అధికారానికి తిరిగి వచ్చిన ఇందిరాగాంధీ సోవియన్ యూనియన్‌ను సమర్థించారు. 1986లో నేను ప్రప్రథమంగా అమెరికాకు వెళ్ళాను. అక్కడ నేను బోధిస్తున్న విశ్వవిద్యాలయంలో ఒకసారి అఫ్ఘాన్ ప్రవాస స్వాతంత్ర్య సమరయోధుల సమావేశానికి వెళ్ళాను. తజిక్ యోధుడు అహ్మద్‌షాకు వారు మద్దతుదారులు. 'ఇందిరాగాంధీ మమ్ములను నిరాశ పరిచారు. సోవియట్ దురాక్రమణను ఆమె ఎలా సమర్థించారు? భారత ప్రభుత్వం ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకుంది?' అని ఒక అఫ్ఘాన్ విద్యార్థి నన్ను ప్రశ్నించాడు. నేను సమాధానం ఇవ్వలేకపోయాను. నన్ను ప్రశ్నించిన అఫ్ఘాన్ విద్యార్థి చాలా పొడగరి. నేనీ వ్యాసం రాస్తున్న సమయంలో అతని రూపం నా కళ్ళకు కనిపిస్తోంది, అతని మాటలు నా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. అతడి ప్రశ్న సహేతుకమైనది. సోవియట్లకు మద్దతునివ్వడం ద్వారా ఇందిర గొప్ప తప్పిదం చేశారు. సాధ్యమైనంత త్వరిత గతిన ఆ ఆక్రమణ ముగిసేలాగా భారత ప్రభుత్వం కృషి చేసి ఉండవలసింది. భారత్, ఇతర మిత్ర దేశాల మద్దతుతో సమకూరిన భరోసాతోనే అఫ్ఘాన్‌లో సోవియట్ యూనియన్ ఒక దశాబ్దం పాటు తిష్ఠ వేసింది. విషాదమేమిటంటే సోవియట్ వ్యతిరేక పోరు మత ఛాందసవాదతత్వాన్ని సంతరించుకుంది. అంతర్యుద్ధం అఫ్ఘాన్‌లో సకల జీవన రంగాలను శిథిలం చేసింది. ఆ శిథిలాల నుంచే తాలిబన్ ప్రభవించింది. అంతిమంగా సోవియట్ ఆక్రమణదారులు, వియత్నాం నుంచి అమెరికా నిష్క్రమించినట్టుగా అవమానకరమైన రీతిలో వెనక్కి వెళ్ళిపోయారు. 2001లో అమెరికా తొలుత అఫ్ఘాన్‌పై బాంబు దాడులు చేసి, ఆ తరువాత సైన్యాన్ని పంపింది. అమెరికా చర్య, సోవియట్ యూనియన్ దురాక్రమణ కంటే కించిత్ సమర్థనీయమైనది. ఎందుకంటే న్యూయార్క్‌లో సెప్టెంబర్ 11 ఉగ్రదాడులకు కారణమైన అల్‌కాయిదా గ్రూప్‌నకు కాబూల్ లోని తాలిబన్ ప్రభుత్వం ఆతిథ్యమివ్వడమే కాకుండా అన్ని విధాల సహాయ సహకారాలు అందించింది. 2002 సంవత్సరాంతంలో న్యూయార్క్ టైమ్స్ జర్నలిస్ట్ థామస్ ఫ్రైడ్ మాన్ బెంగలూరుకు వచ్చాడు. ఒక పరస్పర మిత్రుని గృహంలో ఆయనతో సమావేశమయ్యాను. అఫ్ఘాన్ అనంతరం ఇరాక్‌ను దురాక్రమించేందుకు అమెరికా చేస్తున్న సన్నాహాలను ఆయన అనేక నిస్సార వాదనలతో సమర్థించారు. సెప్టెంబర్ 11 దాడులలో ఇరాక్ ప్రమేయం లేదని, అంతేకాకుండా అమెరికాకు చాలా దూరంలో ఉన్న ఆ దేశం నుంచి వాషింగ్టన్‌కు ఎలాంటి ముప్పులేదని నేను వాదించాను. వియత్నాంలో అమెరికాకు ఏమి జరిగిందో గుర్తుచేశాను. అయితే తర్కంగానీ, చారిత్రక సాక్ష్యాధారాలు గానీ ఆయనకు పట్టనేలేదు. తమ అనైతిక, న్యాయవిరుద్ధ దురాక్రమణను సమర్థించుకునేందుకు ఇరాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయనే కట్టుకథను అమెరికన్లుప్రచారం చేశారు. నిజానికి ఇరాక్‌ను దురాక్రమించుకోవడం అగ్రరాజ్య దురహంకార చర్య. దాని భయానక పర్యవసానాలు ఇప్పటికీ ప్రపంచాన్ని కలవరపెడుతూనే ఉన్నాయి. ఆ దురాక్రమణతో ఇరాక్ ప్రజలు ఎదుర్కొన్న (మాటల్లో వర్ణించలేని) బాధలు, వ్యధలకుబీ ఆ తరువాత మధ్యప్రాచ్యంలో సంభవించిన అంతర్యుద్ధాలకు థామస్ ఫ్రైడ్ మాన్, డేవిడ్రెమిన్సిక్ లాంటి పాత్రికేయులు, నాటి బ్రిటిష్ ప్రధాని టోనీ బ్లెయిర్ లాంటి వారు బాధ్యులు అని చెప్పక తప్పదు. అలాగే చరిత్రకారులు జాన్ లెవిస్ గడ్డీస్, నియల్ ఫెర్గూసన్ లాంటివారు కూడా బాధ్యులే. ఇరాక్‌ను ఆక్రమించుకోవడం మీకూ, మీ దేశానికే కాకుండా సమస్త ప్రపంచానికి మేలు జరుగుతుందని ప్రోత్సహించడం వల్లే నాటి అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ ఆ దురాక్రమణకు ఆదేశించారు. అమెరికన్లు 1975లో వియత్నాం నుంచి నిష్క్రమించారు. 28 సంవత్సరాల అనంతరం 2003లో ఇరాక్‌ను ఆక్రమించారు. సోవియట్ యూనియన్ సైన్యం 1989లో అఫ్ఘానిస్తాన్ నుంచి నిష్క్రమించింది. 33 సంవత్సరాల అనంతరం రష్యా సైన్యం ఉక్రెయిన్‌ను ఆక్రమించింది. ప్రతి సందర్భంలోనూ ప్రజలు, నాయకులు అంతకు ముందటి దుస్సాహసం ఎంత విషాదభరితంగా, అవమానకరంగా ముగిసిందో మరచిపోయారు! కాలం తెచ్చిన మరపు అది. ఆ దురాక్రమణల మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. వియత్నాం, ఇరాక్‌లు అమెరికాకు భౌగోళికంగా వేల యోజనాల దూరంలో ఉన్నాయి. అఫ్ఘానిస్తాన్ సోవియట్ యూనియన్ సరిహద్దులకు సమీపంలో ఉన్న దేశం. ఉక్రెయిన్, రష్యన్ ఫెడరేషన్‌కు పొరుగు దేశం. తాను ప్రపంచ ఏకైక అగ్ర రాజ్యాన్ని కనుక ఎక్కడైనా సరే ఎవరూ తన మాటను జవ దాటకూడదనే అహంకారమే ఇరాక్ ఆక్రమణకు అమెరికాను పురిగొల్పింది. తేడాలకంటే సాదృశ్యాలే ఎక్కువగా ఉన్నాయి.

# మసకబారిన జ్ఞానకాంతులు





భారత జాతీయోద్యమ నాయకులు ఉత్కృష్ట నాగరికతా విలువల పునరుజ్జీవానికి, సమస్త మానవాళి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, జ్ఞాన వికాసానికి ఆరాటపడ్డారు. ఇప్పుడు మన జాతిని నిర్వచిస్తున్న, సమష్టి జీవనపథాన్ని నిర్దేశిస్తున్న జాతీయవాదం, ఉషా మెహతాను ప్రభవింపచేసిన ప్రగతిశీల జాతీయవాదానికి పూర్తిగా విరుద్ధమైనది. నిర్హేతుక ఔద్ధత్యాన్ని ప్రదర్శించే తీవ్ర జాతీయవాదమిది. దీనివల్లే ప్రపంచం వైపుకు తెరిచిఉన్న మన జ్ఞాన గవాక్షాలు మూసుకుపోతున్నాయి. సాంస్కృతిక వైవిధ్యం అనాగరిక దాడులకు గురవుతోంది. ముంబైనాకు ప్రియమైన భారతీయ నగరం. ఆ మహా నగరంలో నాకు ఇష్టమైన ప్రదేశం మణిభవన్. ఈ గృహంలోనే మహాత్ముడు తరచు బస చేస్తుండేవారు. తాను నిర్వహించిన పలు సత్యాగ్రహ ఉద్యమాలకు ఆయన ఆ ఇంటిలోనే పథకాలు రచించారు. మణిభవన్ ఇప్పుడు గాంధీజీ స్మారకమందిరంగా ఉంది. 1990 దశకం తొలినాళ్లలో నేను మొదటిసారి మణిభవన్‌ను సందర్శించాను. ఒక వృద్ధురాలికి నన్ను పరిచయం చేశారు. మూర్తీభవించిన నిరాడంబరత ఆమె. మెల్లగా, మృదువుగా మాట్లాడారు. అవును, క్విట్ ఇండియా ఉద్యమ నాయిక ఉషా మెహతా సమక్షంలో ఉన్నాను. ఆ ఉద్యమ కాలంలో రహస్య రేడియో ప్రసారాలను నిర్వహించడంలోఉష కీలకపాత్ర వహించారు. ఆ ప్రసారాల ద్వారా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ఆమె సజీవంగా ఉంచారు. కాంగ్రెస్ రేడియోను ప్రారంభించినప్పుడు ఉషా మెహతా వయస్సు 22 ఏళ్లు మాత్రమే. కళాశాల విద్యార్థిని. బ్రిటిష్ వలస పాలకులు అంతిమంగా ఆ రేడియో స్టేషన్‌ను కనుగొని నిర్వాహకులను అరెస్ట్ చేశారు. ఉష పలు సంవత్సరాలు కారాగార వాసంలో ఉన్నారు. విడుదలైన తరువాత తన విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. బాంబే విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర ఆచార్యురాలుగా విద్వత్ శిఖరాలను అధిరోహించారు. మణిభవన్ వ్యవహారాల నిర్వహణలో ఆమె కీలక పాత్ర నిర్వహించేవారు. బోధన, పరిశోధనలకే అంకితమైన ఉషా మెహతా అవివాహిత. ఉషా మెహతా నిర్వహించిన కాంగ్రెస్ రేడియో క్విట్ ఇండియా ఉద్యమ చరిత్రలో ఒక స్ఫూర్తిదాయక అధ్యాయం. ఉషా థక్కర్ ఇటీవల తన 'కాంగ్రెస్ రేడియో : ఉషా మెహతా అండ్ ది అండర్ గ్రౌండ్ రేడియో ఆఫ్ 1942' అనే పుస్తకం ద్వారా ఆ ఉత్తేజకర గాథను సమగ్రంగా వర్తమాన తరానికి వివరించారు. ఉషా మెహతా పూర్వ విద్యార్థినే కాకుండా మణిభవన్ నిర్వహణలో సైతం భాగస్వామి అయిన ఉషా థక్కర్ శ్రమించి, పరిశోధించి, రచించిన 'కాంగ్రెస్ రేడియో' నేటి తరంతో నేరుగా మాట్లాడుతుంది. 1942 అక్టోబర్ 20న కాంగ్రెస్ రేడియో ప్రసారం చేసిన ఒక ప్రసంగంలోని కొన్ని భాగాలను ఉటంకిస్తాను: 'ప్రపంచ మానవాళికి భారత ప్రజలు ఆశాభావ, శాంతి, సుహృద్భావ సందేశాన్ని పంపుతున్నారు. ఒక దేశం ప్రజలు మరొక జాతి జనులపై పాల్పడుతున్న సంహార కాండను నేడు మరచిపోదాం. నిజమైన శాంతికాముక, మెరుగైన ప్రపంచాన్ని నిర్మించుకునేందుకు ప్రతీ దేశం నాగరికతా ప్రత్యేకతలు, ప్రతీ ప్రజానముదాయం సంస్కృతీ విలక్షణతలను మనం నేర్చుకుని, ఆచరించవలసి ఉంది. మనకు జర్మనీ సాంకేతిక నైపుణ్యాలు, ఆమె వైజ్ఞానిక మేధ, ఆమె సంగీతం అవసరం. ఇంగ్లాండ్ ఉదారవాదం, ఆమె నైతిక స్థైర్యం, సాహిత్యం మనకు కావాలి. ఇటలీ లాలిత్యాన్ని మనం అలవర్చుకోవాలి. రష్యా పాత సాధనలు, కొత్త విజయాలను మనం ఔదలదాల్చాలి. నిష్కల్మషంగా నవ్వే, నవ్వుకునే, నవ్వించే గుణాన్ని ఆస్ట్రియా నుంచి మనం పరిగ్రహించాలి. ఆమె సంస్కృతిని, అందమైన జీవన రీతిని మన బతుకుల్లో భాగం చేసుకోవాలి. చైనా గురించి మనం ఏం చెప్పగలం? ఆమె విజ్ఞత, ఆమె ధైర్యం, ఆమె నూతన నమ్మకం మనకు ఏడుగడ అవ్వాలి. యువ అమెరికా సాహస స్ఫూర్తి, శ్రమ సిరుల ధగధగలను మనమూ పెంపొందించుకోవాలి. ఆదివాసుల జ్ఞానసంచయం, పాపాయి సరళత్వం మన భావికి వెలుగులు చూపాలి. శాంతి పునరుద్ధరణకు, మానవ నాగరికతా గౌరవ పునరుజ్జీవానికి మనకు సమస్త మానవాళి సమష్టి సహకారం అవసరం'. మహా విధ్వంసకర, మహోగ్ర వినాశనకర యుద్ధంలో ప్రాచ్య, పాశ్చాత్య దేశాలు తలమునకలై ఉన్న తరుణంలో యువ ధీమంతురాలు ఉషా మెహతా రాసి, ప్రసారం చేసిన ఈ ఉత్తేజకర సందేశం ఆనాటి భారతీయ జాతీయవాద స్ఫూర్తి సంపూర్ణ ప్రతిఫలనమే. విదేశీ పాలన నుంచి విముక్తికి కంకణం కట్టుకున్న జాతి, రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించుకునేందుకు ప్రాణాలను సైతం సమర్పించేందుకు సిద్ధమైన జనావళి, ఉపఖండపు వివిధ ప్రాంతాల భాషా, సంస్కృతుల కాంతులను సమ్మిళితం చేసుకున్న పురా నవ మేధో భారతి ఒక సత్యాన్ని గుర్తించాయి, ఆవాహన చేసుకున్నాయి. ఇరుగు పొరుగుదేశాల, విశాల ప్రపంచపు సమస్త సమాజాల అత్యుత్తమ సాంస్కృతిక సంప్రదాయాలు, రాజకీయ సామర్థ్యాలు, బౌద్ధిక సంపత్తిని పక్షపాత రహితంగా గౌరవించి, వాటి గుణశీలత గ్రహించడం మనకు మేలు చేస్తుంది. అదీ, ఉషా మెహతా భారతదేశం. ఉత్కృష్ట నాగరికతా విలువల పునరుజ్జీవానికి, సమస్త మానవాళి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు, జ్ఞాన వికాసానికి ఆరాటపడిన తరమది, ఆయత్తమైన కాలమది. అయితే ఇప్పుడు మనం ఒక భిన్న భారతదేశంలో నివశిస్తున్నాం. మన జాతిని నిర్వచిస్తున్న, సమష్టి జీవన పథాన్ని నిర్దేశిస్తున్న వర్తమాన జాతీయవాదం, ఉషా మెహతాను ప్రభవింపచేసిన ప్రగతిశీల జాతీయవాదానికి పూర్తిగా విరుద్ధమైనది. నిర్హేతుక ఔద్ధత్యాన్ని ప్రదర్శించే తీవ్ర జాతీయవాదమిది. జాతిపరమైన, మరీ ముఖ్యంగా మతాభినివేశ ఆధిక్యత గురించి నిత్యం ఘోషించే జాతీయవాదమిది. యుద్ధోన్మాదం అంతర్లీనంగా ఉన్న జాతీయ తత్వమిది. అంతర్ముఖత్వం వహిస్తున్న ధోరణి ఇది. ఆర్థిక విధానాలలోనూ ఇది వ్యక్తమవుతోంది సుమా! భారతీయ వ్యవస్థాపనా సామర్థ్యాన్ని అభివృద్ధిపరిచే మిషతో అసమర్థతను పెంపొందిస్తున్నారుబీ ఆశ్రితులను అందలాలు ఎక్కిస్తున్నారుబీ ఆర్థిక ప్రగతికి పాతర వేస్తున్నారు. విద్యా విధానాల విషయానికి వస్తే ఆధునిక వైజ్ఞానిక జ్ఞానసంచయాన్ని ఉపేక్షించి, హిందువుల పురాతన విజ్ఞాన పద్ధతులే ఉత్కృష్టమైనవనే స్వాభిప్రాయ బద్ధ సిద్ధాంతాలకు పెద్ద పీట వేసేందుకు ప్రచ్ఛన్న ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రపంచం వైపుకు తెరిచిఉన్న మన జ్ఞాన గవాక్షాలను మూసివేస్తూ దేశంలో అంతర్గతంగా సాంస్కృతిక వైవిధ్యంపై అనాగరిక దాడి చేస్తున్నారు. తినే తిండి, ధరించే బట్టలు, వివాహ బంధాల విషయంలో వైయక్తిక ఇష్టాయిష్టాలపై విధిస్తున్న ఆంక్షలే అందుకు నిదర్శనాలు కావూ? ఆధునిక భారతదేశ నిర్మాతలు ప్రపంచంలో విస్తృతంగా పర్యటించిన సంస్కృతీ పరులు. 'ఆనోభద్రా క్రతవో యన్తు విశ్వతః' (ఉత్తమ భావాలు అన్ని వైపుల నుండి రావాలి) అన్న ఋగ్వేద దార్శనికతను విశ్వసించినవారు. బహుశా, విశ్వజనీన దృక్పథంతో జాతి పునర్నిర్మాణానికి పూనుకున్న తొలి ఆధునిక భారతీయుడు రాజారామమోహన్ రాయ్. ఈ పునరుజ్జీవనోద్యమ నిర్మాత గురించి తదనంతర కాలం బెంగాలీ చింతకుడు ఒకరు ఇలా రాశారు: 'ఐరోపా ఆదర్శాలలో నిమగ్నం కాకపోవడం వల్లనే ఆయన వాటిని ఫలప్రదంగా స్వాయత్తం చేసుకోగలిగారు. ఆయనలో ఎటు వంటి భావదారిద్ర్యం, మేధో బలహీనత లేవు. తన సొంత మేధో సంస్కృతిలో సుస్థిరంగా నిలబడి, ఎక్కడ నుంచి ఎలాంటి భావ సంగ్రహణం చేసుకోవాలో ఆయన సమర్థంగా నిర్ణయించుకోగలిగారు. భారతీయ జ్ఞానసంపద ఆయనకు పరాయిదేమీ కాదు. దానిని ఆయన అప్పటికే తన సొంతం చేసుకున్నారు. పర్యవసానంగా ఇతరుల జ్ఞానసంపదను నిశితంగా పరిశీలించి ఏది ఉత్కృష్టం, ఏదికాదు, దేన్ని పరిగ్రహించాలి, దేన్ని తిరస్కరించాలనే విషయమై ఆయనకు స్పష్టమైన ప్రమాణాలు ఉన్నాయి'. రామమోహన్ రాయ్ ప్రపంచ దృక్పథపు సద్గుణాలు, శక్తిమంతమైన ఆధారాలను ప్రతిభావంతంగా గుర్తించిన ఈ చింతకుడు రవీంద్ర మహాకవి. ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికాలలో విస్తృతంగా పర్యటించిన రవీంద్రుడు తనకు, తన దేశానికి అవసరమైన భావస్రవంతిని స్వీకరించిన వివేకశీలి. ప్రపంచ (సంస్కృతీ నాగరికతల) దర్పణంలో భారత్‌ను వీక్షించడం ద్వారా మాతృదేశ వైఫల్యాలు, లొసుగులు, లోపాలను, వాటికి కారణాలను వారు ప్రభావశీలంగా కనుగొన్నారు. జాతి ఔన్నత్యానికి వాటిల్లిన కళంకాలను తొలగించేందుకు వారు ప్రయత్నించారు. ఇతరుల నుంచి స్వీకరించిన నవీన భావాలను భారతదేశ పరిస్థితులకు వారు సృజనాత్మకంగా అనువర్తన చేసిన తీరుకు భారత రాజ్యాంగమే ఒక ఉత్కృష్ట ఉదాహరణ. నిజానికి, ఆ కాలంలో ఇతర దేశాలలో నివశించే లేదా విద్యాభ్యాసం చేసే అదృష్టం లేని భారతీయులు కూడా సుదూర తీరాలనుంచి ప్రవహించిన ప్రగతిశీల భావాలను ఆవాహన చేసుకున్నారు. ఆ భావాల ప్రస్థాన బిందువుల విషయంలో జాతిపరమైన, సాంస్కృతికపరమైన పక్షపాతాలకు తావివ్వలేదు. కనుకనే 19వ శతాబ్ది తుది దశాబ్దాలలో జ్యోతిరావు ఫూలే కుల వివక్షకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటంలో అమెరికాలో బానిసత్వ నిర్మూలనకు ఉద్యమించిన వారి నుంచి స్ఫూర్తి పొందారు. 1942లో తరుణ దేశభక్తురాలు ఉషా మెహతా తన ప్రియమైన భారతదేశం ఐరోపా, రష్యా, ఇటలీ, చైనా, అమెరికా నుంచి ఏమి నేర్చుకోవాలనే విషయమై స్ఫూర్తిదాయకమైన రచన చేయగలిగారు. తొలి తరాల భారతీయ దేశభక్తులు ఇతర సంస్కతుల నుంచి స్వీకరించడమేకాదు, వారూ వివిధ వైదేశిక సంస్కృతులకు సమున్నత ప్రదానాలు చేశారు. 19వ శతాబ్ది పూర్వార్ధంలోనే ఇంగ్లాండ్‌లో ఓటుహక్కును విస్తృత ప్రజానీకానికి కల్పించవలసిన అవసరముందని రామమోహన్ రాయ్ వాదించారు. ఒక శతాబ్ది అనంతరం చైనా, ఐరోపా, లాటిన్ అమెరికాలోని రచయితలు, చింతకులకు రవీంద్రుడు విశేష స్ఫూర్తినిచ్చారు. అమెరికా పౌరహక్కుల ఉద్యమంపై గాంధీ ప్రభావం అందరికీ విదితమే. ప్రజాస్వామ్యం, సౌభ్రాతృత్వంను అభివృద్ధిపరచడంలో అంబేద్కర్ కృషిని స్వదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. భారతీయ దేశభక్తులు ఒకనాడు పక్షపాతరహిత వైఖరులతో ఇతర సంస్కృతులను అధ్యయనం చేశారు, వాటి నుంచి నేర్చుకున్నారు. అయితే నేటి అగ్రగామి భారతీయ నాయకుల సైద్ధాంతిక శిక్షణ పూర్తిగా విరుద్ధమైనది. నరేంద్ర మోదీ, అమిత్ షా తదితరులను రూపొందించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖ సంకుచితత్వ దృష్టికి, విదేశీ సంస్కృతులపట్ల విముఖతకు నెలవు. పూర్వీకుల మత విశ్వాసాలనే విచక్షణరహితంగా పొగడడం, (ఊహాత్మక) శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రతినబూనడం, హిందువులే సకల మానవాళికి 'విశ్వగురు' అవుతారనే ప్రహసనప్రాయ భావనలనే అక్కడ నేర్పడం పరిపాటి. విశాల ప్రపంచం ఆ సంఘీయుల నుంచి నేర్చుకోవల్సింది ఏమీ లేదు. ప్రపంచం నుంచి నేర్చుకునేందుకు వారూ ఇష్టపడకపోవడం మరింత శోచనీయం.

## విషాదగీతం

యుద్ధాన్ని స్వప్నించడం
మూరు?ల కలలోనే సాధ్యమౌతుంది
ఆ విషాద స్వప్నంలో
కట్టుకున్న అద్దాల కలల మేడలు
కుప్పకూలిపోతాయిజి
నగరాలకు నగరాలు
రాత్రికి రాత్రే కనుమరుగైపోతాయి
దారులంతా నిశ్శబ్దంతో నిద్రపోతుంటాయి
యేరులంత రక్తంతో పారుతుంటాయి
అమ్మ ఒడిలో నిద్రబోతున్న పసిబిడ్డకు
తూటా తగిలి శాశ్వతంగా నిద్రిస్తుంది

సాయంత్రం వేళ కళకళలాడే బజార్లు
శవాల గుట్టలతో కాలిపోతుంటాయి
తల్లిదండ్రులు కాలమైపోతే
ఓ పసిబిడ్డ
గడ్డి తింటున్న దయనీయ దృశ్యాలు
కండ్లకు కన్నీళ్ళు తెప్పిస్తాయి
వాగు పక్కన సగం కాలిన యాజమాని
దేహాన్ని కుక్క పీక్కు తింటున్న
ఆకలి చిత్రం కనిపిస్తుంది
వందలేండ్లపాటు నిర్మించుకున్న పునాదులు
వేలయేండ్లనాటి చరిత్ర కాయిదాలు



బూడిదలో భగ్గుభగ్గున మండిపోతుంటాయి
ఏడేడు తరాల నాటి వారసత్వం
ఎన్నో జాతుల సాంస్కృతిక సంపద
మూలాలు ముల్లెలు భాషలు యాసలు

యుద్ధం మంటలకు పరిసమాప్తం!
యుద్ధం ఈ నేలపై ఎక్కడ జరిగినా
విషాద గీతమే – దాని రూపాంతరం!

**– అవని శ్రీ**

## వెటర్నరీ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి సిధిరి అప్పలరాజు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి26: గన్నవరంలోని ఎన్టీఆర్ వెటర్నరీ విద్యార్థులు చేస్తున్న రిలే దీక్షను సందర్శించిన పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెటర్నరీ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి అప్పలరాజు వెటర్నరీ విద్యార్థుల సమస్యలు సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చిన మంత్రి మంత్రి హామీతో విద్యార్థుల దీక్ష విరమణ 23 రోజులుగా రిలే దీక్ష చేస్తున్న విద్యార్థులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన అనంతరం అప్పలరాజు మీడియాతో మాట్లాడుతూ వెటర్నరీ విద్యార్థుల సమస్యలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది స్టైఫండ్ పెంచే విషయంలో సీఎం జగన్మోహన్ రెడ్డితో చర్చించి న్యాయం చేస్తాం రాష్ట్రంలో వెటర్నరీలో ఖాళీగా ఉన్న పోస్ట్ లను భర్తీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మొబైల్ వెటర్నరీ క్లినిక్స్ పెట్టి వాటిలో కూడా వెటర్నరీ డాక్టర్ ని నియమించే విధంగా చూస్తాం తద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రానున్నాయి ఏఒక్క విద్యార్థి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ప్రభుత్వం విద్యార్థుల పట్ల చాలా ఉదారంగా ఉంటుంది అన్నారు..

## అడపా బాబ్జి సంస్మరణ సభ



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 26: గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం సమావేశ మందిరంలో స్వర్గీయ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ జీవితకాల సభ్యులు అడపా బాబ్జి సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ కమిటీ పెద్దలు బాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అభివృద్ధికి బాబ్జి చేసిన సేవలను స్టేడియం కమిటీ పెద్దలు స్మరించుకున్నారు. ఆయన అకాల మృతి గుడివాడకు తీరనిలోటని చేయడం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్లు లంక దాసరి ప్రసాదరావు, యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, స్టేడియం కమిటీ పెద్దలు పొట్లూరు కృష్ణారావు, బోగ్గారపు తిరుపతయ్య, నేరుసు శేషగిరి, పలు క్రీడా విభాగాల కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో అవినీతి:కంచర్ల



కావలి మార్చి 26ప్రజాపాలన ప్రతినిధి: ధాన్యం సేకరణలో వైకాపా ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని భాజాపా కిసాన్ మోర్చ రాష్ట్రకార్యదర్శి కంచర్ల మురళికృష్ణ నాయుడు తెలిపారు. శనివారం ఆయన నివాసంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం సేకరణ అవినీతికి అక్రమాలకు అడ్డాగా మారిందని అన్నారు. రైతులకు అండగా బిజెపి రాష్ట్రఅధ్యక్షులు సోము వీర్రాజు , కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి లు మార్చి 28 తేదీన నెల్లూరు పర్యటనకు వస్తున్నారని తెలిపారు. రైతులకు అండగా ధర్నా నిర్వహిస్తూన్నట్లు తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం సేకరణ పూర్తిగా దళారులు ,రైస్ మిల్లర్లు , అధికారుల అండతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 16660 రూపాయలు కాకుండా 13000 రూపాయలకు రైతులనుంచి సేకరించడం జరుగుతుందని అన్నారు. ఎరువుల ధరలు పెరగడం వలన ఎకరాకు 30 వేల రూపాయలు పెట్టుబడి అవుతున్న తరుణంలో రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మిల్లర్లలు ధాన్యం ప్రభుత్వము నిర్ణయించిన ప్రకారం తరుగు తీసుకొనేలా మరియు బిర్జికాటల మోసాలపై తక్షణం తనిఖీ చేపట్టాలని , ప్రస్తుతం రైస్ మిల్లర్లు రైతులనుంచి 40 కేజీల ధాన్యం బస్తాకు 5 కేజీల తరుగు చొప్పున సేకరించడం జరుగుతుంది త్వరలోనే ధాన్యం సేకరణలో జరిగిన వినితిని కేంద్రప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## కక్ష్య పూరిత బదిలీలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డ్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్

విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రైవేటీకరణ నిర్ణయం పై గళమెత్తిన నాయకులపై కక్ష్య పూరితంగా బదిలీలను చేస్తున్నారని,తక్షణమే ఈ బదిలీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డ్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆనంద్.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ ను ప్రైవేట్ పరం కాకూడదు అని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాని అసోసియేషన్ తరపున డిమాండ్ చేశారు....

# జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే సుధాకరబాబుల పర్యటన



సంతనూతలపాడు మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి. ప్రకాశంజిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం లోని పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సుధాకరబాబు జెడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా చీమకుర్తి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను చీమకుర్తి పట్టణంలోని జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ స్వగృహంలో జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబు, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి చేతులమీదుగా అందచేశారు. అనంతరం చీమకుర్తి నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ మద్దులూరి ఆదిశేషయ్య దశ దినకర్మ కార్యక్రమంనకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాగులుప్పలపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబు, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలకు మండల పరిషత్ అధ్యక్షురాలు నల్లమలపు అంజమ్మ, కృష్ణారెడ్డి, ఎంపీడీవో కుసుమకుమారి వీరికి పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. భారత దేశ రాజకీయ చరిత్రలోనే మహిళల సంక్షేమం కొరకు మరియు రాజ్యాధికారం దిశగా పెద్దపీట వేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబు నాగులుప్పలపాడు మండల సర్వసభ్య సమావేశంలో స్పష్టం చేశారు. తొలుత శాఖల వారీగా సమీక్ష జరిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకు చేరటానికి మండల పరిషత్ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు అందరూ సంయుక్తంగా పనిచేయాలని సూచించారు. జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివప్రసాదరెడ్డిలు కూడా ఈ సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి విచ్చేసి తమ అమూల్యమైన సందేశాన్ని అందజేసిన ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబుతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మలను మండల పరిషత్ అధ్యక్షురాలు నల్లమలపు అంజమ్మ, కృష్ణారెడ్డి శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. అలాగే నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయ కాంప్లెక్సు ప్రహరీ గోడ నిర్మాణం కొరకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబుతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాగులుప్పలపాడు మండలంలోని ఉప్పుగుండూరు మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్న శనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబు సందర్శించి ఈ సందర్భంగా శనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకరబాబు ప్రారంభించడం జరిగింది.

## శుద్ధీకరణ ప్లాంట్ల ద్వారా మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం: జిల్లా కలెక్టర్ జె.నివాస్



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చ 26: గుడివాడ రూరల్ మండలం శేరివేల్పూరు గ్రామంలో మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ల ద్వారా మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అన్నారు. గుడివాడ మండలం శేరివేల్పూరు గ్రామంలో మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ నిర్మాణం పనులను శనివారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మురుగు నీటి సమస్య ఎక్కువగా ఉందని మురుగు నీటిలో కాలుష్య కారకాలు 40 శాతానికి మించి ఉండటంతో ఎటువంటి అవసరాలకు వినియోగించడానికి వీలులేకుండా ఉందన్నారు. మురికి నీటి శుద్ధీకరణ ప్లాంట్ల ద్వారా మురుగునీటిని శుద్ధి చేసి కాలుష్య కారకాలను 10 శాతం లోపు తీసుకొనివచ్చి ఆ నీటిని జిల్లాలో వివిధ అవసరాలకు వినియోగించుకునేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామం పట్టణాలలో మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని పంట సాగు, తదితర అవసరాలకు వినియోగించటం జరుగుతుందన్నారు దీనివల్ల పర్యావరణ పరిరక్షణతోపాటు మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, శుద్ధి చేసిన నీటిని వివిధ పంటల సాగుతో పాటు, ఇతర అవసరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మురుగునీటి శుద్ధికరణ ప్లాంట్లను గుడివాడ మండలం శేరివేల్పూరు, సిద్ధాంతం గ్రామాలలో సాయిల్ బయో టెక్నాలజీ తో ప్రయోగాత్మకంగా 30 ఎం.ఎల్.డి. సామర్థ్యం గల మురుగు నీటి శుద్ధికరణ ప్లాంట్లను ఒకొక్కటి 15 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటిలో స్వచ్ఛ భారత్ మిషన్ 3.5 లక్షల నిధులు సమకూర్చగా, మిగిలిన మొత్తాన్ని కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ నిధుల నుండి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మురుగు నీరు పేరుకుపోయి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాలలో పెద్ద ఎత్తున మురుగు నీటి శుద్ధికరణ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్.వి.వి. సత్యనారాయణ , గుడివాడ ఎంపిడివో వెంకటరమణ, శేరివేల్పురు గ్రామ సర్పంచ్ మేడిపల్లి ప్రభాకర్రావు, సిద్ధాంతం గ్రామ సర్పంచ్ ఇస్సా కృష్ణమూర్తి , ఆర్ డబ్ల్యు ఎస్ డి.ఈ పి.లీలకృష్ణ, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ.ఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈఓపిర్డి డి.వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దారు సి హెచ్.గోపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి పి.పూర్ణచంద్రరావు, సచివాలయ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశం



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 26: ఈ నెల 28 ,29 తేదీల్లో జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం అన్న అంశంపై గుడివాడ ఆటో నగర్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వామపక్షాలు, పలు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నేతలు పాల్గొని సమ్మె విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల, రైతాంగం, కార్మిక వర్గాలతో పాటుగా సాధారణ ప్రజానీకం తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వామపక్ష నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అడుసుమిల్లి శ్రీనివాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.సి.పి రెడ్డి, ఏఐటియుసి గుడివాడ కార్యదర్శి గూడపాటి ప్రకాష్ బాబు, సిఐటియు పట్టణ కార్యదర్శి లక్ష్మణరావు, పలు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి వారి కల్చరల్ ఫెస్ట్-2022
## స్థానిక గీతాంజలి విద్యాసంస్థల ఆధ్వర్యంలో కల్చరల్ ఫెస్ట్




వినుకొండ మార్చి 26(ప్రజాపాలన ప్రతినిధి): గీతాంజలి వారి కల్చరల్ ఫెస్ట్-2022 స్థానిక గీతాంజలి విద్యాసంస్థల ఆధ్వర్యంలో. కల్చరల్ ఫెస్ట్- 2022ను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ వై. లక్ష్మణ కిషోర్, ముఖ్య అతిథిగా హాజరై గత రెండు సంవత్సరాలుగా కరోనా వలన చిన్నారులు విద్య కు దూరమై అనేక ఇబ్బందులను ఎదుర్కొనగా. ఈ విద్యాసంవత్సరంలో అనేకమంది విద్యార్థులు కోల్పోయిన విద్య జ్ఞానాన్ని తిరిగి పొందడం లో ఎంతో కష్టపడుతున్నారని అలాగే వారి శ్రమకు తగిన ఫలితం రావాలి అని ఆకాంక్షించారు. అలాగే చిన్నారులకు తమ విద్యా సంస్థల తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ అత్యాచార చట్టం




## అధికారిక పార్టీకి చుట్టం: ఎస్.మల్లి

కావలి మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి :వైకాపా ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచర చట్టం అధికార పార్టీకి చుట్టంగా మారిందని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి తెలిపారు. శనివారం జర్నలిస్ట్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ కి ఒక చట్టం ,ఇతరులకు ఒక చట్టం గా మారిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచర నిరోధక చట్టాన్ని అధికార పార్టీ నాయకులు వారి రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగిస్తే మాత్రం నాన్ బెయిల్ క్రింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారని అన్నారు. దళితులు ,గిరిజనులు అన్యాయం జరిగిందని కేసు పెడితే స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిస్తున్నారని , ఇదేమి న్యాయం అని ప్రశ్నించారు.. బోగోలు మండలం కొండ బిట్రగుంట వద్ద రాచగిరి చెంచయ్య అనే వ్యక్తిని అత్యంత దారుణంగా కొట్టి రక్తపు గాయాలు చేసిన వ్యక్తికి కూడా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారన్నారు. గతంలో సుప్రీంకోర్టు ఏడు సంవత్సరాల కంటే శిక్ష తక్కువ ఉన్న నేరాలకు సి ఆర్ పిసి 41 -ఎ ప్రకారం స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిస్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని కూడా అనకూలంగా మార్చుకుని చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారన్నారు. కొంతమంది అవినీతి అధికారులను జర్నలిస్టులు సమాచారం అడిగినా అధికార పార్టీ నాయుకులపై వార్తలు వ్రాసినా జర్నలిస్టులపై కూడా ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి వాటిని దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా డిజిపికి ఆర్డర్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా యానాది సమాఖ్య అధ్యక్షరాలు బాపట్ల సత్యవతి, యకసిరి లక్మయ్య ,జలదంకి మాల్యాద్రి జరుగుమల్లి విజయరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ కొండూరు అనీల్ బాబును అరెస్ట్ చేయాలి

**రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు దాసరి శివాజీ**



కావలి మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో గత వారం రోజులుగా పెను సంచలం రేపుతున్న గుంటూరు జిల్లాకు చెందిన దళిత మైనర్ బాలిక పై సామూహిక అత్యాచారం చేసిన వ్యక్తును అరెస్ట్ చేయాలని ముఖ్యంగా ఈ అత్యాచార ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు ను అరెస్ట్ చేసి పదవి నుంచి తప్పించాలని రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు దాసరి శివాజీ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా పేరిచర్ల కు చెందిన దళిత మైనర్ బాలికకు కరోనా సోకటంతో ఆమె హస్పటల్ లో చేరగా అక్కడ నర్సుగా ఉన్న స్వర్ణకుమారి ఆమెకు వైద్యం తగ్గిస్తానని తరువాత నా దగ్గర అసిస్టెంట్ గా ఉండాలని మాయమాటలు చెప్పి ఆ బాలికను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ ముఖ్య అనుచరుడు కన్నా భూశేఖర్ రెడ్డికి అప్పజెప్పిందన్నారు. ఆ తరువాత ఆమెను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేసి ఆమె పై సామూహిక అత్యాచారం జరిపారన్నారు.అనంతరం నెల్లూరు లోని ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు గెస్ట్ హౌస్ నందు ఆ బాలికను ఉంచి అనేకమంది అత్యాచారానికి పాల్పడటం జరిగిందన్నారు. అనంతరం ఆ బాలిక వారి దగ్గర నుంచి తప్పించుకొని తండ్రి దగ్గరకు వెళ్ళి జరిగిన విషయం తెలియజేయటం జరిగిందన్నారు. అనంతరం వారు గుంటూరు ఎస్పీని కలసి జరిగిన విషయం తెలిపారన్నారు. అనంతరం ఎస్సీ కమీషన్ ను కూడా కలవటం జరిగిందన్నారు. ఎస్సీ కమిషన్ ఆదేశాలతో పోలీసులు ప్రధాన నిందుతులైన స్వర్ణకుమారిని ,భూ శంకర్ రెడ్డితో పాటు మరో 35 మందినిఅరెస్ట్ చేయటం జరిగిందన్నారు. వీరిలో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబును అరెస్ట్ చేయటమే కాక ఆయనను పదవి నుంచి తప్పించాలన్నారు. అలానే దళిత మైనర్ బాలికపై అత్యాచరం చేసిన ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేసి పోక్సో ,నిర్భయ కఠినమైన చట్టాలు పెట్టి ఆ బాలికకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు వెంకీ ,మస్తాన్ పాల్గొన్నారు.

# ఉగాది నుండి గడప గడపకు వైఎస్సార్ సీపీ: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ పరిష్కార దిశగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. నగర కమిషనర్ రంజిత్ భాషాతో కలిసి 57, 62, 64 డివిజన్లలో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. తొలుత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి న్యూ రాజరాజేశ్వరి పేట చేరుకున్నారు. క్షేత్రస్థాయిలో తాగునీరు సరఫరా అవుతున్న తీరుపై స్థానికులను ఆరా తీశారు. నగర ప్రజలకు సురక్షితమైన తాగునీటి సరఫరా అందించేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎల్బీఎస్ నగర్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి డివిజన్, కాలనీలలో పర్యటించి వాటికి శాశ్వత పరిష్కారం చూపిస్తున్నట్లు వెల్లడించారు. కొన్ని ప్రాంతాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటుగా.. మరికొన్ని చోట్ల ప్రజావసరాలకు అనుగుణంగా త్రాగునీటి పైపులైన్లను ఆధునికీకరిస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి డెవలప్ మెంట్ ఫండ్ నుంచి నియోజకవర్గానికి రూ. 2 కోట్ల నిధులు మంజూరైనట్లు ఈ సందర్భంగా మల్లాది విష్ణు తెలిపారు. ఈ నిధులతో ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మరోవైపు ఉగాది నుంచి గడప గడపకూ వైఎస్సార్ సీపీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా ప్రజలు జగనన్న సంక్షేమ రాజ్యంలో లబ్ధి పొందిన వివరాలను పొందుపరిచిన బుక్ లెట్లను ఇంటింటికి తిరిగి అందజేయబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించవలసిందిగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు సూచించారు. నగర కమిషనర్ రంజిత్ భాషా మాట్లాడుతూ డివిజన్ల పర్యటనలో డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్య సమస్యలను ప్రధానంగా గుర్తించినట్లు వెల్లడించారు. సమస్యల పరిష్కానికి తక్షణ చర్యలు చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కండ్రికలోని కెకె అపార్ట్ మెంట్ వద్ద ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా ఒక మంచినీటి బోరును కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు ఇసరపు దేవి, అలంపూరు విజయలక్ష్మి, నాయకులు యరగొర్ల శ్రీరాములు, అలంపూరు విజయ్, ఇసరపు రాజా రమేష్, కాళ్ల ఆదినారాయణ, ఖాన్, వీరబాబు, బోరాబుజ్జి, రామిరెడ్డి, గుర్రాల ఏసుబాబు, జె.డి.కృప, జి.వెంకటేశ్వరమ్మ, వీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మిస్బా మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని

### టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమిమ్ ఖాన్ డిమాండ్



వినుకొండ మార్చి 25 (ప్రజాపాలన ప్రతినిధి): చిత్తూరు జిల్లా పలమనేరు పట్టణం లో 10 వ తరగతి విద్యార్థిని మిస్బా మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమిమ్ ఖాన్ డిమాండ్ చేసారు. స్థానిక టీడీపీ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థిని మిస్బా ఆత్మహత్య కు వైసీపీ నాయకుడు సునీల్, ప్రిన్సిపాల్ నరేష్ కారణమయ్యారు అని, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓ ముస్లిం విద్యార్థిని పై ఇంతటి దుర్మార్గం జరిగితే ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష తో పాటు మైనారిటీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు స్పందించకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థిని మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు సౌదాగర్ జానీ భాషా, ఆయూబ్ ఖాన్, సిద్దారపు ఫరిద్, రజవల్లి బాజీ, గోల్డ్ కరీముల్లా, ఇంజన్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణకు ఆహ్వానం అందు కున్న ఎమ్మెల్సీ అరుణ్



నందిగామ మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి:చందర్ల పాడు మండలంలోని రామన్నపేట గ్రామంలోఈనె ల 28(సోమవారం)సాయంత్రం 4 గంటలకు మాజీ ము ఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి నూతన విగ్రహా ఆవిష్కరణ కు ఆహ్వానిస్తూ ఆహ్వానాన్ని శాసన మం డలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కి , అందజేశారు.


## విద్య వలన ఉన్నత స్థానం పొందవచ్చు

### 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం



వేటపాలెం, మార్చి26,ప్రజాపాలన : విద్య వలన ఉన్నత స్థానం పొందవచ్చని, ఇష్టంతో చదివి లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలు పొందాలని, విశ్రాంత ప్రొఫెసర్ మహాసముద్రం నాగేశ్వరీ భాస్కర్, విశ్రాంత డీఎస్పీ కట్టా రాజ్ వినయ్ కుమార్ లు అన్నారు. వేటపాలెం మండలంలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురంలోని అనాథ వృద్ధశరణాలయం కమిటీ ఆధ్వర్యంలో, దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం పంపిణీని, ముఖ్య అతిధులుగా పాల్గొన్న విశ్రాంత ప్రొఫెసర్ మహా సముద్రం నాగేశ్వరీ భాస్కర్, విశ్రాంతడీఎస్పీ కట్టా రాజ్‌వినయ్‌కుమార్‌లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, దేశాయిపేట హైస్కూలుకు, తమవంతు సాయమం దించడం జరుగుతుందని, అనాథ శరణాలయ కమిటీ సేవలు అభినందనీయమని అన్నారు. శరణాలయంలో పేద గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనాథాశ్రమ కన్వీనర్ డా. సత్రం మల్లేశ్వరరావు, డాక్టర్ బట్ట బదరీనాథ్,హైస్కూలు, ఎలిమెంటరీ స్కూలు హెచ్ఎం.లు కె.మాల్యాద్రి, ఎస్‌వీఎల్. ప్రసాద్, కమిటీసభ్యులు, ఉపాధ్యాయులు, గర్భిణీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో బిల్డింగ్ కార్మికులు



నందిగామ మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి: సమస్య ల పరిష్కారం కోసం మార్చి 28,29 తేదీల్లో జరిగే దే శవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులంతా పని బంద్ చేసి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సం ద ర్భంగా శనివారం గాంధీ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి న రసింహారావు మాట్లాడుతూకృష్ణాజిల్లా బిల్డింగ్ వర్క ర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చె య్యాలని ప్రయత్నాలు చేస్తున్నది. నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం త్రమే కాక ఉన్న కార్మిక చట్టాన్ని రద్దు చేసి వాటి స్థానంలో కార్మికులకు ఏ మాత్రం ప్రయో జనం లేని 4 లేబర్ కోడ్లను తీసుకురావటాన్ని ఆరేకి స్తూ మార్చి 28, 29 తేదీల్లో 2 రోజులు దేశ వ్యాప్తంగా సమ్మె చేయాలని అఖిల భారత కార్మిక సంఘాలు పి లుపునిచ్చాయి. భవన నిర్మాణ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరుతూ నిర్మాణ రంగంలోని అన్ని వృత్తుల కార్మికులు 2 రోజులు పనిబంద్ చేసి సమ్మె లో పాల్గొనాలనిమండల కేంద్రాలలోబరవన కార్య క్రమాలు నిర్వహించాలని కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలోబిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అ ధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జి ల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సిఐటియు నంది గామ కార్యదర్శి కే గోపాల్, బిల్లింగ్ వర్కర్స్ యూని యన్ అధ్యక్షులు షేక్ పితాన్, ఉ పాధ్యక్షులు సత్యనా రాయణ, కోశాధికారి ఆకుల శేషగిరి, కార్మికులు తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు



నరసరావుపేట.మార్చి 26. ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడుగా అచ్చెన్నాయుడు ప్రజా సమస్యల పై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో టీడీపీ అభివృద్ధికి విస్తరణకు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అటువంటి సమర్ధవంతమైన నాయకుడు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకోవటం తన కెంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,అచ్చెన్నాయుడు పిలుపు మేరకు ఈ నెల 29న టీడీపీ 40వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో జరిగే పసుపు దళ పాదయాత్రలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడుకు ఫోన్ లో డా??చదలవాడ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అచ్చెన్నాయుడు జన్మదిన కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి,నరసరావుపేట మండల పార్టీ బండారుపల్లి విశ్వేశ్వరరావు, రొంపిచర్ల మండల తెలుగు యువత అధ్యక్షుడు గాడిపర్తి సురేష్,పొనుగోటి సాంబశివరావు,కాంద్రతి సాంబయ్య, కొవ్వూరు బాబు,వడ్లమూడి శివరమయ్యా,ముంద్రు శివకోటి,అప్పారావు,అనిల్,బంగారం తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి



చీరాల, మార్చి26,ప్రజాపాలన : ఎమ్మెల్యే కరణం బలరామ్, ఆయన తనయుడు, వైసిపి యువనేత కరణం వెంకటేష్ ల సహకారంతో, మాజీమంత్రి డాక్టర్ పాలేటిరామారావు సలహాలు, సూచనలనుసరిస్తూ, రాష్ట్రంలోనే ఉత్తమ ఆదర్శవంతమైన వార్డుగా, 19వ వార్డును అభి వృద్ధిపరచడమే తన లక్ష్యమని, కౌన్సిలర్ మించాల సాంబశివరావు స్పష్టంచేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కరణం బలరాంకృష్ణమూర్తిల ఆదేశానుసారం, వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ యువనేత కరణంవెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో,గడప గడపకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకార్యక్రమంలో భాగంగా,19నుండి 19వ వార్డు కౌన్సిలర్ మించాల, వార్డు పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రజలందరూ సహకా రం అందించి, వార్డును అభివృద్ధిపథంలో నడిపేందుకు చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు. గడప గడపకు తిరిగి, ప్రజలను వ్యక్తిగ తంగా కలిసి సమస్యలు అడిగితెలుసుకున్నారు. వార్డుఅభివృద్ధికి సహకరించాలని, గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వార్డు పరిధిలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు అందరూ సేవాదృక్పథం కలిగి నవారేనని, ఏ సమస్య ఉన్నా , తమ దృష్టికి తెస్తే ఎమ్మెల్యే బలరామ్, వెంకటేష్‌ల సహకారంతో,సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని, వార్డ్ ప్రజలకు, హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు, అందిం చటమే లక్ష్యమన్నారు. వార్డులోని విస్తృత ప్రచారంలో, పెద్ద సంఖ్యలో మహిళలు,సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బలరాం, వెంకటేష్ లకు రుణపడి ఉంటాం




చీరాల, మార్చి26,ప్రజాపాలన : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే కరణంబలరామ్, ఆయన తనయుడు వైసీపీ యువనేత కరణంవెంకటేష్ ల ఆశయాలకనుగుణంగా, వారిసహకారంతో, వార్డును అభివృద్ధిపరిచేందుకు కృషిచేస్తానని, చీరాల మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు షేక్ ఫాతిమా, 8వవార్డ్ ఇంచార్జి షేక్ మహిముద్,లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్, ఎమ్మెల్యే బలరాం ఆదేశాలమేరకు, వైసిపి యువనేత కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో,గడప గడపకు వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ కార్యక్రమంలోభాగంగా, చీరాలమున్సి పల్ 8వవార్డ్‌లో,గత 8రోజులుగా, విస్తృతంగా గడప గడపకు పర్యటిస్తూ, ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, ఎమ్మెల్యేబలరామ్, వైసిపి యువనేత కరణం వెంకటేష్ ద్వారా, సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలకు హామీ ఇచ్చారు. మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలుగా అవకా శం ఇచ్చి, నమ్ముకున్నవారికి అండగా ఉ ంటామని నిరూపించుకున్నారని, షేక్ మహిమూద్, షేక్ ఫాతిమా దంపతులు స్పష్టం చేశారు. తన సతీమణి షేక్‌ఫాతిమాకు మున్సిపల్ కో-ఆప్షన్ పదవి, ఎమ్మెల్యేబలరాం,వెంకటేష్‌ల చలువేనని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, వారికి మంచిపేరు తెస్తామని, పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమపథకాలందించేలా,నిష్పక్షపాతంగా పని చేస్తా మని, 8వవార్డ్ ఇంచార్జి షేక్ మహిముద్ అన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా అలుపెరగకుండా, ప్రజాసమస్యలపరిష్కారానికి, నిరంతరం ప్రజల కు చేరువవుతూ, వారిసమస్యలు తెలుసు కుంటున్న వైసీపీయువనేత కరణంవెంకటేష్ సేవాభావమే, తమకుస్ఫూర్తి అని వారన్నారు. కార్యక్ర మంలో 8వవార్డ్ ఇంచార్జి షేక్ మహిముద్, పఠాన్‌బుడే,షేక్ మస్తాన్‌వలి,సయ్యద్‌అమీర్,షేక్ హిదయతుల్లా, డేటావిజయ్‌కుమార్, సచివాలయసిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్ ను పరిశీలిస్తున్న బొల్లా గిరిబాబు



వినుకొండ మార్చి 25 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నిర్మిస్తున్న ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలిస్తున్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు యువనాయకులు బొల్లా గిరిబాబు.

## విజయవంతం ఉచిత వైద్య శిబిరం



నరసరావుపేట.మార్చి 26. ప్రజాపాలన ప్రతినిధి :విజయవంతమైన ఉచిత వైద్యశిబిరం పట్టణం లో శనివారం ఉదయం 11 గంటలకు నరసరావుపేట పట్టణంలోని ఏనుగు బజార్ లో కృతి ఫౌండేషన్ మరియు రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగినది. ఈ శిబిరంలో సుమారు 100 మంది మహిళలను స్థానిక భారతి నర్సింగ్ హోమ్ డాక్టర్.శ్రీమతి శ్రావణి %వీ.వా. వాదీ+% గైనకాలజిస్ట్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసి ఉచితంగా మందులను అందచేయటం జరిగినది. మహిళలకు షుగర్ టెస్ట్ వారి సిబ్బందిచే నిర్వహించటం జరిగినది. శిబిరానికి కావలసిన మందులకు ప్రవల్లిక సత్యం ,మునగ వేణు మాధవ్ ,చేగు వెంకటేశ్వరరావు సహకరించినారు. ఈ కార్యక్రమంలో పూనూరి కృష్ణ కుమారి,బట్టు వెంకట అశ్వని, వెల్లంపల్లి కేశవరావు,రేవడి రామకృష్ణ,తాడువాయి శ్రీనివాసరావు,పల్లకి సౌజన్య, జానీ,షకీరా,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వసాయి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో యువనాయకుడు బొల్లా గిరిబాబు



వినుకొండ మార్చి 26 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ పట్టణంలోని బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నందు విశ్వసా యి జూనియర్ కళాశాల 4వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు యువనాయకుడు బొల్లా గిరిబాబు

## ఉత్తమ ఎం ఈ ఓ గా అవార్డు గ్రహీత అయిన సయ్యద్ జ ఫ్రూల్ల కు ఘన సన్మానం



వినుకొండ మార్చి 26(ప్రజాపాలన ప్రతినిధి): ఆత్మీయ అభినందన సభ డాక్టర్ రామినేని ఫౌండేషన్ ద్వారా ఉత్తమ ఎం ఈ ఓ గా అవార్డు గ్రహీత అయిన సయ్యద్ జ ఫ్రూల్ల ను వినుకొండ మండలం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ పెదకంచర్ల కాంప్లెక్స్ తరుపున కాంప్లెక్స్ చైర్మన్ సెక్రెటరీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఎం ఈ ఓ జఫ్రూల్ల విశిష్ట అతిథిగా వివేకానంద విద్యాసంస్థల అధినేత రఫిక్ అహ్మద్, సెక్రెటరీ బాలాజీ నాయక్, హెచ్ఎం మరియు ఎస్.కె. గౌస్ అధ్యక్షులుగా నిర్వహించారు. ఎం ఈ ఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తి ధర్మాన్ని అంకితభావంతో పని చేయాలని తెలిపారు. రఫిక్ అహ్మద్, మాట్లాడుతూ మంచి ఉపాధ్యాయులు ఎల్లప్పుడు గౌరవించ పడతారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను నాయక్, శివ కుమారి , పుష్పలీల, అరుణ సురేఖ, ఎలీషా బాబు, సంగీతరావు, కృష్ణవేణి, ఏకేవి. ప్రకాష్, ఆర్. శ్రీనివాసరావు, జి. రామారావు, మరియు పలువురు ఉపాధ్యాయులు ఎంఈఓ ను ఘనంగా సన్మానించారు.

## ధాన్యాన్ని కేంద్రమే కొనుగోలు చేయాలి



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మార్చి 26:మంత్రి కేసీఆర్.. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణలో పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరికి నిరసనగా అన్ని గ్రామ పంచాయతీ తీర్మానం చేయాలని ఆదేశించడం జరిగింది.. అందుకు అనుగుణంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు తీర్మానాలతో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్నం ముద్దప్ప ..కౌన్సిలర్ మధు యాదవ్.. ఆధ్వర్యంలో తీర్మానాలను సీఎం.. పీఎం.. లకు పంపించడం జరిగింది.

## " సి " గ్రేడ్ ప్రమోషన్ ఇప్పించాలి

**టీబీజీకేఎస్ నాయకునికి విజ్ఞప్తి చేసిన కార్మికులు**



బెల్లంపల్లి, మార్చి 26 , ప్రజా పాలన ప్రతినిధి: ఫిట్టర్ గా మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసిన వారికి "సీ" గ్రేడ్ ప్రమోషన్ ఇచ్చే విధంగా చూడాలని, ఈ పి ఫిట్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించాలని శ్రీరాంపూర్ లోని ఈపి ఫిట్టర్ డిపార్ట్మెంట్, కార్మికులు బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావుకు శనివారం నాడు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కౌన్సిలింగ్ నిర్వహించే విధంగా చూస్తానని," బి "గ్రేడ్ నుండి "సీ" గ్రేడ్ ప్రమోషన్ విషయమై కార్పొరేట్, టీబీజీకేఎస్ నాయకుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, శ్రీనివాస్, సుధాకర్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

**ఆటో డ్రైవర్స్ తో అల్లూరి లోకేష్**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 26 (ప్రజాపాలన, ప్రతినిధి) : కార్పొరేటర్ల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను విద్యాభ్యాసం చేసే చర్యలను నిలుపుదల చేయాలని, ఈనెల రేపు 28, 29, తేదీల్లో నిర్వహించే దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆటో స్టాండ్ లో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను ఆటో డ్రైవర్స్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడంతో రాబోయే ఈ రోజుల్లో సామాన్యులు కనీస సౌకర్యాలను పొందే అవకాశం ఉండదని సూచించారు. దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు కర్షకులు ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేందర్, శ్రీకాంత్, శ్రీను, నాగేష్, బాబా,తదితరులు పాల్గొన్నారు.

## రావినూతల అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం



బోనకల్ మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని రావినూతల గ్రామంలోని అంగన్వాడీ – 4 కేంద్రం లో శనివారం రోజున పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ సిడిపిఓ కమలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ సి డి పి ఓ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు తీసుకునే ఆహారంలో భాగంగా పోషక విలువలు కల గుడ్డు పాలు ఆకుకూరలు లాంటివి తప్పనిసరిగా తీసుకోవాలని,తద్వారా రక్తహీనత నుండి బయటపడవచ్చని అన్నారు. మూడు సంవత్సరములు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించడం వలన స్వేచ్ఛగా ఆటపాటలతో ఎల్.కె. జి ,యూకేజీ పూర్తి చేసి ఒకటో తరగతి కి సంసిద్ధం అవుతారని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రం లోని పిల్లలకు బరువులు పరిశీలించి బరువు తక్కువ గా ఉన్న పిల్లలకు వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలకు ప్రతి రెండు గంటలకు ఒకసారి పోషకాహారం అందించాలని తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునీత, అంగన్వాడి టీచర్ శివ నాగేంద్ర ,ఆయా పార్వతి ,విద్యార్థుల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బార్ కౌన్సిల్ కార్యదర్శిగా చేను రవికుమార్



బెల్లంపల్లి, మార్చి 26, ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో చేను రవికుమార్ న్యాయవాది కార్యదర్శిగా ఎన్నిక కాగా, అధ్యక్షునిగా పోటీచేసిన చిప్ప మనోహర్, అంకం శివకుమార్ కు, చెరి 12 ఓట్లు సమానంగా రావడంతో ఫలితాన్ని నిలుపుదల చేస్తూ ఎన్నికల అధికారి ఫలితాన్ని వాయిదా వేశారు.గత కొన్ని రోజులుగా ఎన్నికల కోసం సమాయత్తమైన న్యాయవాదులు, ఉత్కంఠభరితంగా జరిగిన ఎన్నికల్లో నలుగురు న్యాయవాదులు వివిధ కారణాలతో హాజరుకాకపోగా, ఒక న్యాయవాదిని ఎదుటి వర్గం వారు కిడ్నాప్ చేసి ఓటింగ్ లో పాల్గొనకుండా చేశారని ఒక వర్గం వారు ఆరోపించారు.గెలుపొందిన చేను రవికుమార్ ను తోటి న్యాయవాదులు, పత్రికా విలేకరులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజన్న రాజ్యం కోసమే షర్మిలమ్మ పాదయాత్ర

### షర్మిల పాదయాత్రలో పాల్గొన్న మద్దెల వాకాలి



మధిర మార్చి 26 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని స్థాపించడం కోసమే వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పాదయాత్ర చేస్తున్నారని వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర నాయకులు రిటైర్డ్ సీఐ మద్దెల ప్రసాదరావు చింతకాని మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో కొనసాగుతున్న వైయస్ షర్మిల పాదయాత్రలో వారు పాల్గొని సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా మద్దెల ప్రసాదరావు వాకా వీరారెడ్డి మాట్లాడుతూ దొంగతనం ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రజలకు ఎంతో సంతోషంగా ఉన్నారని వారు గుర్తు చేశారు. రాజన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. గతంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని అదే తరహాలో వైఎస్ షర్మిల పాదయాత్ర చేపట్టారని, షర్మిల పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని వారు తెలిపారు. ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగా ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మారిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మేనిఫెస్టోని సైతం ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన 7 ఏళ్లలో అమల చేరుకోవడం దుర్మార్గమన్నారు. పేదలకు డబల్ బెడ్రూమ్ ఇల్లు లేవని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రావటం లేదని, రైతులకు రుణమాఫీ అమలు చేయలేదని, దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వలేదని వారు ఆరోపించారు. వరి ధాన్యాన్ని కొనుగోలు విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతున్నాయని వారు విమర్శించారు పెంచిన విద్యుత్ చార్జీలను గ్యాస్ పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో వైయస్ షర్మిల నాయకత్వంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అఖండ విజయం సాధించి, రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని తీసుకువస్తామని వారు తెలిపారు.

## మధిర బార్ అసోసియేషన్ కు ముగిసిన నామినేషన్ల పర్వం: బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లారావు

మధిర మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం జరిగినమధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా మోటమర్రి గ్రామానికి చెందిన బోజెడ్ల పుల్లారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.బి.పుల్లారావు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి చేపట్టారు .ఈయన మోటమర్రి వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా కూడా కొనసాగుతుండటం విశేషం .అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా ఆత్కూరు గ్రామానికి చెందిన కోట జ్ఞానేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎర్రుపాలెం గ్రామానికి చెందిన గంధం శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్నికయ్యారు.అదేవిధంగా జాయింట్ సెక్రటరీగా భైరవభట్ల వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారి యొక్క పదవీ కాలము ఏప్రిల్, 1 ,2022 నుంచి మొదలవుతుందని ఎన్నికల అధికారి విజయ్ కుమార్ తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు అభినందించారు..


## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**



వికారాబాద్ బ్యూరో 26 మార్చి ప్రజాపాలన : ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయల కల్పన కొసం మన ఊరు – మన బడి కార్యక్రమం పనులు చేపట్టెందుకు అవసరమైన ప్రతిపధనలను ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో పొందుపార్చాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శనివారం స్థానిక డిపిఆర్ సి భావనములో మన ఊరు – మన బడి వెబ్ సైట్ పై సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, మన ఊరు – మన బడి కార్యక్రమంలో చేపట్టే పనులకు సంబంధించి ప్రత్యేకంగా సాఫ్ట్ వేర్ రూపొందించడం జరిగిందని, పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలు హెడ్ మాస్టర్ ల ద్వారా ఎప్పటికప్పుడు ఇందులో అప్లోడ్ చేయాలని సూచించారు. ఎంపికైన ప్రతి పాఠశాలకు చేపట్టాల్సిన పనులకు సంబందించిన ఫోటోలను హెడ్ మాస్టర్ల ద్వారా యాప్ లో అప్లోడ్ చేసి అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారులకు పంపించాలన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు అట్టి పనులను పరిశీలించి ఖర్చుకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసిన యాప్ ద్వారా ఇఇ లు డిఇ ల ద్వారా జిల్లా కలెక్టర్ కు పంపినట్లయితే జిల్లా కలెక్టర్ ఆమోదము మేరకు నాణ్యమైన పనులు చేపట్టాల్సి ఉంటుందని తెలియజేసినారు. మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ పనులను గ్రామీణ ఉపాధి హామీ క్రింద మాత్రమే చేపట్టాలని సూచించారు. వారం రోజులలో ఎస్టిమేషన్లు ఆన్లైన్ ద్వారా పంపి మంజూరి అనుమతులు పొంది పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ఇట్టి పనులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకదేవి, ఇరిగేషన్ ఇఇ రేణుక దేవి, డిస్ట్రిక్ట్ మేనేజర్ మహమూద్ అలీ, మండల విద్యా శాఖ అధికారులు, వివిధ శాఖల డిఇ లు, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## టెలీకన్సల్టెన్సీ ద్వారా నిపుణులైన వైద్యులతో సలహాలు సూచనలు




హైదరాబాద్ 26 మార్చి ప్రజాపాలన: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక సదుపాయాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దళిత బంధు, మనవూరు మనబడి –మన బస్తీ మనబడి నేడు టెలీకన్సల్టెన్సీ ద్వారా నిపుణులైన వైద్యుల తో బాధితుల రోగ నిర్ధారణ చేసి సలహాలు సూచనలు ఇస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఉచితంగా నిపుణులైన వైద్యుల చేత టెలిఫోన్ ద్వారా రోగ నిర్ధారణ చేసి బాధితులకు సలహాలు సూచనలు ఇస్తారన్నారు.జనగాం జిల్లా దేవరుప్పుల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిషోర్ తాల్క వివరించారు. ఇది మంచి పథకం అని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీడియా ద్వారా కోరారు. పత్రికలు సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇది సామాజిక బాధ్యత అని కోరారు. దేవరుప్పుల ప్రాంత వాసులు వైద్య నిపుణులకు టెలి కౌన్సులేషన్ రిజిస్ట్రేషన్: ఉదయం 9 నుండి 11 గంటల వరకు ఉంటుందన్నారు.తదుపరి డాక్టర్ తో సంప్రదింపులు: మధ్యాహ్నం 12 నుండి 2 గంటల వరకు జరుగుతుందని వివరించారు.సోమవారం నుండి శనివారం వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే తెలంగాణ డయాగ్నోస్టిక్స్తో అనుబంధించబడిన ల్యాబ్ పరీక్షలు సోమ, శుక్రవారాల్లో దాదాపు 57 పరీక్షలు, ప్రతిరోజూ సాధారణ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తారని తెలిపారు. థైరాయిడ్, రక్తపోటు, చక్కెర వ్యాధి మొదలగు 57 రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని మీడియా ద్వారా కోరారు .

## గిరిజన రిజర్వేషన్లు పెంపుకై ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిల పక్షంతో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలి :గిరిజన లంబాడీల ఐక్య వేదిక అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిది) : రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల రిజర్వేషన్ పెంచామని చెపుతుంటే కేంద్రం మాకు అందలేదని చెప్పటం వల్ల గిరిజనులు నష్టపోతున్నారని అన్నారు గిరిజన లంబాడీల ఐక్య వేదిక అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గిరిజన రిజర్వేషన్ల పెంపుపై అఖిల పక్షం ను ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు.ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే తక్షణమే జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం కూడా గిరిజనులకు కుంటిసాకులు చెపుతూ గిరిజనులను మోసం చేస్తున్నదని అన్నారు. అడగాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అడగట్లేదని ఇవ్వాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేయటం మర్చిపోవటం కేసీఆర్ కు పరిపాటిగా మారిపోయాయన్నారు.రిజర్వేషన్లు పెంచమని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని, అందుకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామన్నారు. లేదంటే కేసీఆర్ పాలనకు చరమగీతం పాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సమితి జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు గిరిజన ఐక్య వేదిక నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటా

**వికారాబాద్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 26 మార్చి ప్రజాపాలన : కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడుకుంటానని వికారాబాద్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతు కు ఆనంద్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ లోని నాగేష్ గుప్తా గార్డెన్స్ లో నిర్వహించిన వికారాబాద్ మండలం తెరాస పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి వికారాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తెరాస పార్టీ అధ్యక్షులు కెసిఆర్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాలతో ప్రతి కార్యకర్త గర్వంగా పార్టీ కోసం పని చేయాలన్నారు. తెరాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ నాయకత్వంలో క్రమశిక్షణగా కార్యకర్తలు నడుచుకోవాలని, ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కొత్తగా పార్టీలో చేరిన నాయకులు పార్టీకోసం పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, మన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకు వెళుతూ పార్టీ విధానాలకు కట్టుబడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇంటెలెక్చువల్ ఫోరం కో కన్వీనర్ గా శంకరోల్ల రవి కుమార్ నియామకం



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఇంటెలెక్చువల్ ఫోరం కో కన్వీనర్ గా శంకరోల్ల రవి కుమార్ నియమించారు.ఈ మేరకు శనివారం ఓబీసీ మొర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాజ్ ఆయన కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలే భాస్కర్ మాట్లాడుతూ బాల్యం నుంచే అర్ ఎస్ ఎస్ లో పని చేసిన శంకరోల్ల రవికుమార్ వివిధ కార్పొరేట్ కంపెనీల్లో రాష్ట్రస్థాయిలో అధికారిగా పనిచేసిన అనుభవంతో పాటు హైదరాబాద్ పాలమూరు కురువ సంఘంలో వర్కింగ్ ప్రెసిడెంట్గా వ్యవహరిస్తున్నార న్నారు. చాలా ఏళ్లుగా ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఇంటెలెక్చువ ల్ ఫోరం కో కన్వీనర్ గా నియమించామని తెలిపారు.ఈ సందర్భంగా శంకరోల్ల రవి కుమార్ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తనకు అప్పజెప్పిన ఈ బాధ్యతలను సక్రమంగా అమలు చేస్తానని పేర్కొన్నారు.

## మండల పరిషత్ సమావేశంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్




బోనకల్, మార్చి 26 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం నందు జరిగిన మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన మొత్తం వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ మండల పరిషత్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గొట్టిపాటి శ్రీదేవి, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ అధ్యక్షులు బంధం శ్రీనివాస్ రావు, టిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, రాపల్లి సర్పంచ్ మండల తిరుమల రావు, మోర్ల నరసింహారావు, రేగళ్ల వీరయ్య, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్ లు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సమ్మర్ లోనే రణబీర్-అలియా పెళ్లి భాజాలు



బాలీవుడ్ జంట రణబీర్ కపూర్-అలియా భట్ చాలా కాలంగా ప్రేమించుకుంటోన్న సంగతి తెలిసిందే. ఈ జంట పెళ్లిపై మీడియాలో రకరకాల డిబేట్లు నడిచాయి. ప్రేమించుకున్న వారంతా ఒక్కొక్కరుగా పెళ్లి చేసుకుంటున్నారుగానీ.. ఈ జంటకి మాత్రం ఇంకా టైమ్ రాలేదా? అంటూ సెటైర్లు వేసే స్థాయికి వ్యవహారం చేరుకుంది. దీంతో విసుగిపోయిన అలియాభట్ సైతం ఇద్దరికి ఎప్పుడో పెళ్లి అయిపోయిందని.. అది మనసులో జరిగిపోయిందని ఓపెన్ అయింది. అలియాభట్ ఇలా అనడానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయి. ఇందులో రణబీర్ కపూర్ నాంన్నుడు సంగతి కూడా ఓ కారణంగా హైలైట్ అయింది. ఇవన్నీ చూసిన మీడియా జనం ఇద్దరు పెళ్లి చేసుకోవడం నిజంగా జరుగుతుందా? లేక కొందరిలో మధ్యలోనే బంధానికి బ్రేకప్ చెబుతారా? అని సైతం మీడియా కథనాలు హీటెక్కించాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా రణబీర్ కపూర్ తల్లి నీతూకపూర్ వ్యవహారం చూస్తుంటే ఇద్దరి పెళ్లికి ముహూర్తం సెట్ చేసినట్లు కనిపిస్తుందంటూ బాలీవుడ్ మీడియాలో కథనాలొస్తున్నాయి. ఇటీవలే నీతుకపూర్ పెళ్లి బట్టలు సహా వివాహానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయమని ఫేమస్ డిజైన్ మనీష్ మల్హోత్రాని కలిసారుట. పెళ్లి బట్టల దగ్గర నుంచి అన్ని ఈవెంట్లకు సంబంధించి డిజైనర్ దుస్తులన్నీ అదిరిపోయేలా ఉండాలని ఆర్డర్ ఇచ్చారుట. దీంతో ఈ వేసవిలో రణబీర్-అలియా జంట వివాహ బంధంతో ఒకటి కాబోతున్నారంటూ మీడియాలో ఒక్కసారిగా వార్తలు గుప్పుమంటున్నాయి. ఇంత వరకూ ఈ విషయంలో మౌనం దాల్చిన నీతు కపూర్ ఎట్టకేలకు పెళ్లికి గ్రీన్ సిగ్నెల్ ఇచ్చేసిందని అంటున్నారు. రీషీ కపూర్ కోరిక మేరకు ఊరంత పందిరేసి.. బంతి భోజునాలు ఏర్పాటు చేసి ఘనంగా పెళ్లి చేయాలని తుది నిర్ణయం తీసేసుకున్నట్లు తెలుస్తోంది. అదే నిజమైతే అంతా హ్యాపీ. ఇప్పటివరకూ పెళ్లి విషయంలో రణబీర్ కపూర్ కుటుంబ సభ్యుల నుంచి సరైన స్పష్టత రాలేదని మీడియాలో ప్రచారం సాగేది. ఇప్పుడు ప్రచారానికి తాత్కాలికంగా ఫుల్ స్టాప్ పడినట్లే. ఇటీవలే అలియాభట్ గంగూబాయి కతియావాడితో భారీ సక్సెస్ ని ఖాతాలో వేసుకున్న సంగతి తెలిసిందే.

## 'ది వారియర్' ఎగ్జైటింగ్ అనౌన్స్మెంట్ అదేనా..!




ఎనర్జిటిక్ స్టార్ రామ్ హీరోగా కృతి శెట్టి హీరోయిన్ గా తమిళ స్టార్ మాస్ డైరెక్టర్ లింగు స్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ది వారియర్. ఈ సినిమా పై మాస్ ఆడియన్స్ తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత రామ్ నుండి ఒక సినిమా వచ్చి ఫ్లాప్ అయ్యింది. జనాలు ఆ సినిమా గురించి పెద్దగా పట్టించుకోకుండా.. ఆ ఫ్లాప్ ను వరిగణలోకి తీసుకోకుండి ది వారియర్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా లో ఉప్పెన బేబమ్మ నటించడం వల్ల కూడా ఆసక్తి అంచనాలు మరింతగా పెరిగాయి అనడంలో సందేహం లేదు. ఇప్పటి వరకు కృతి శెట్టి నటించి విడుదల అయిన సినిమా లు ఉప్పెన తో మొదలుని బంగార్రాజు మరియు శ్యామ్ సింగరాయ్ మూడు సినిమాలు కూడా మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. కనుక ఈమె లక్ ఖచ్చితంగా రామ్ కు వస్తుందని.. తద్వారా ది వారియర్ మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతుంది. చిత్ర యూనిట్ సభ్యులు కొద్ది సమయం క్రితం రేపు ఉదయం 9.46 గంటలకు ఒక ఎగ్జైటింగ్ ప్రకటన చేయబోతున్నట్లుగా ప్రకటించాడు. ఆ ప్రకటన కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసి అందరిలో ఆసక్తిని కలిగిస్తున్నారు. రామ్ అభిమానులతో పాటు మీడియా సర్కిల్స్ లో మరియు ఇండస్ట్రీ వర్గాల్లో కూడా ఆ ఎగ్జైటింగ్ ప్రకటన ఏమై ఉంటుందా అంటూ చర్చలు జరుపుకుంటూ ఎవరికి తోచిన విధంగా వారు ఊహించేస్తున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ది వారియర్ సినిమా విడుదల తేదీని రేపు ఉదయం ప్రకటిస్తారని తెలుస్తోంది. విడుదల తేదీ విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయాన్ని తీసుకున్న చిత్ర యూనిట్ సభ్యులు ఆ తేదీని అధికారికంగా ప్రకటించడం ద్వారా సినిమా పై జనాల్లో మరింతగా ఆసక్తిని పెంచే అవకాశం ఉందని చిత్ర దర్శకుడు లింగు స్వామి మరియు చిత్ర యూనిట్ సభ్యులు భావిస్తున్నారట. ది వారియర్ సినిమా నుండి ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ మరియు గ్లిమ్స్ అన్ని కలిపి సినిమా పై అంచనాలు భారీగా పెరిగేలా చేశాయి అనడంలో సందేహం లేదు. అంచనాలకు తగ్గట్లుగా మాస్ మసాలా ఎలిమెంట్స్ తో లింగు స్వామి ఈ సినిమాను చేస్తున్నట్లుగా అంతా చాలా నమ్మకంతో ఉన్నారు. రామ్ ఈ కథ కోసం చాలా నెలలు వెయిట్ చేసి చివరకు లింగు స్వామికి ఓకే చెప్పాడు అనేది టాక్. ఇక దర్శకుడు లింగు స్వామి విషయానికి వస్తే ది వారియర్ సినిమా కు ముందు తెలుగు లో ఈయన సినిమా చేయాల్సి ఉంది.. అది కూడా అల్లు అర్జున్ తో కాని కొన్ని కారణాల వల్ల సినిమాను చేయలేక పోయాడు. తమిళంలో ఈయన తెరకెక్కించిన సినిమాలు సూపర్ హిట్ అయ్యి తెలుగు లో డబ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. అయితే అదంతా గతం.. ఈమద్య కాస్త డల్ గా ఉన్నాడు. మరి ది వారియర్ తో లింగు స్వామి సెట్ అయ్యేనా అనేది చూడాలి.

## 'నియోజకవర్గం'లో మోస్ట్ పవర్ఫుల్ గా నితిన్ ఫస్ట్ లుక్.!





మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ చిత్రం "మాచర్ల నియోజకవర్గం" కోసం అందరికీ తెలిసిందే. నితిన్ నుంచి చాలా కాలం తర్వాత వస్తున్న ఒక సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ ఇది అందుకే తన ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. మరి ఈ చిత్రం నుంచి ఈరోజు మేకర్స్ అవైటెడ్ ఫస్ట్ లుక్ పోస్టర్ ని ఫస్ట్ ఛార్జ్ గా రిలీజ్ చేస్తున్నట్టు అనౌన్స్ చేశారు. మరి ఈ లుక్ ని మేకర్స్ ఇప్పుడు రిలీజ్ చేశారు. మరి ఈ ఫస్ట్ లుక్ మాత్రం మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. మంచి అగ్రెసివ్ లుక్ లో నితిన్ కనిపిస్తూ ఒక సాలిడ్ యాక్షన్ కి సిద్ధంగా ఉన్నట్టు అనిపిస్తున్నాడు. అలాగే బ్యాక్గ్రౌండ్ చూస్తే పూలు వేషగాళ్ళు, లైటింగ్ చూస్తుంటే అదేదో జాతరలో ఫీస్ట్ ఇచ్చే ఫైట్ సీక్వెన్స్ లా అనిపిస్తుంది. మొత్తానికి అయితే కలెక్టర్ గా ఈ సిద్ధార్థ్ రెడ్డి సినిమాలో మంచి ట్రీట్ ఇచ్చేలా కనిపిస్తున్నాడు. ఇక ఈ సినిమాలో కృతి శెట్టి మరియు క్యాథరిన్ హీరోయిన్స్ గా నటిస్తుండగా ఎం ఎస్ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే శ్రేష్ట్ మూవీస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## 'జెర్సీ' మేకర్ తో చరణ్ హై ఓల్టేజ్ యాక్షన్?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. పాన్ ఇండియా చిత్రం ఆర్ ఆర్ ఆర్ సెట్స్ లో ఉండగానే ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది. జెర్సీ మేకింగ్..సక్సెస్ చూసి చరణ్ అవకాశం కల్పించారు. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే ప్రారంభం కావాలి. అనూహ్యంగా శంకర్ రంగంలోకి దిగడంతో చరణ్ ఆ ప్రాజెక్ట్ పై బిజీ కావాల్సి వచ్చింది. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. శుక్రవారమే ఆర్ ఆర్ ఆర్ కూడా రిలీజ్ అయింది. సినిమా అనుకున్నట్లుగానే సక్సెస్ దిశగా పయనిస్తుంది. దీంతో చరణ్ హ్యాపీ. ఈనేపథ్యంలో గౌమత్ ప్రాజెక్ట్ కి సంబంధించి అప్ డేట్స్ బయటకు వస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా స్పోర్ట్స్ నేపథ్యంతో సాగుతుందని మీడియాలో కథనాలొచ్చాయి. చరణ ని డిఫరెంట్ పాత్రలో చూపిస్తున్నట్లు ప్రచారం సాగింది. తాజాగా ఇది క్రీడా నేపథ్యం కాదని..మెగా పవర్ స్టార్ మాస్ ఇమేజ్ నేపథ్యంలో హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కించనున్నట్లు సోర్సెస్ చెబుతున్నాయి. డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా మలుస్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. యాక్షన్ చిత్రమే అయినా గౌతమ్ మార్క్ కచ్చితంగా ఉంటుందని చెప్పొచ్చు. రొటీన్ యాక్షన్ చిత్రాలకు భిన్నంగా చరణ్ సినిమా ఉంటుందని గెస్ చేయొచ్చు. ప్రతీ సినిమాకి వేరియేషన్ చూపించడం గౌతమ్ ప్రత్యేకత. తొలి సినిమా మళ్లీ రావాని పూర్తి లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కించి సక్సెస్ అందుకున్నారు. అటుపై జెర్సీలో క్రీడా నేపథ్యాన్ని హైలైట్ చేసారు. అందులో అద్భుతమైన ఎమోషన్ ని పండించారు. ఆ రెండు సక్సెస్ లు అతన్ని బాలీవుడ్ వరకూ తీసుకెళ్లాయి. ఇప్పుడు చరణ్ పిలిచి ఛాన్స్ ఇచ్చే వరకరూ వచ్చింది. కాబట్టి చరణ్ నమ్మకాన్ని గౌతమ్ నిలబెట్టాల్సిన బాధ్యత ఉంది. చరణ్ సినిమా యాక్షన్ ఎంటర్ టైనర్ అయినా యూనిక్ పాయింట్ తోనే కథ సాగుతుందని అభిమానులు గెస్ చేస్తున్నారు.

## కమల్ షాకింగ్ డెసిషన్..అందుకేనా?




విశ్వనటుడు కమల్ హాసన్ జెట్ స్పీడ్ తో షూటింగ్ లు పూర్తి చేస్తున్నారు. ఇటీవలే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో నటిస్తోన్న భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ విక్రమ్ షూటింగ్ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ సినిమా పోస్ట్ పొడక్షన్ పనుల్లో ఉంది. జూన్ లో ఆ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మరోవైపు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఇండియన్ -2 బ్యాలెన్స్ షూటింగ్ కి కూడా రంగం సిద్ధమవుతోంది. కొద్ది భాగం షూటింగ్ అనంతరం బ్రేక్ పడిన నేపథ్యంలో రీస్టర్ట్ కి రెడీ అవుతున్నారు. ఈ ఏడాది చివరకల్లా కమల్-శంకర్ ద్వయం ఇండియన్-2 షూట్ మొత్తం పూర్తి చేస్తారు. వచ్చే ఏడాది ఆరంభంలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అవుతాయి. అదే ఏడాది చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రణాళిక నేపథ్యంలోనే కమల్ హాసన్ తాజాగా మరో కొత్త ప్రాజెక్ట్ కి సైన్ చేసినట్లు తెలుస్తోంది. రూరల్ బ్యాక్ డ్రాప్ లో ఓ చిత్రం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కొంబన్ మరుదు వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన ముత్తయ్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ వివరాలు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని కోలీవుడ్ వర్గాల సమాచారం. కమల్ హాసన్ గ్రామీణ నేపథ్యం ఉన్న సినిమాలు చేసి చాలా కాలమవుతోంది. ఫ్యామిలీ నేపథ్యం ఉన్న సినిమాలు చేసి సంవత్సరాలు గడుస్తుంది. గత కొంత కాలంగా టెక్నీకల్ బ్యాక్ డ్రాప్ సినిమాలపైనే దృష్టి పెట్టి ముందుకు వెళ్తున్నారు. టెక్నాలజీ బేస్డ్ సినిమాలు చేయడం కమల్ కి మొదటి నుంచి ఎంతో ఆసక్తి. ఆ కోవలనే మారుతున్న కాలానికి తగ్గట్టు కమల్ కూడా పాత కథల్ని వదిలేసి ట్రెండ్ ని ఫాలో అవుతున్నారు. ఈ క్రమంలో కమల్ చిత్రాలు ఫ్యామిలీ ఆడియన్స్ కి దూరమవుతున్నాయి. ఇప్పుడా ఆ గ్యాప్ ని భర్తీ చేసేందుకే గ్రామీణ నేపథ్యం ఉన్న స్క్రిప్ట్ ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అందులోనూ కమల్ మార్క్ కచ్చితంగా ఉంటుందని చెప్పొచ్చు.

## జానీ మాస్టర్ కి గిఫ్ట్ గా కాస్ట్ లీ థార్!



టాప్ స్టార్స్ కొరియోగ్రాఫర్లలో జానీ మాస్టర్ ఒకరు. టాలీవుడ్ అగ్ర హీరోల చిత్రాలకు డాన్స్ కంపోజ్ చేస్తుంటారు. రామ్ చరణ్..ఎన్టీఆర్..బన్నీ.. మహేష్ ఇలా ఇప్పటివరకూ అగ్ర హీరోలందరికీ చిత్రాలకు కొరియోగ్రఫర్ గా పనిచేసారు. ఆ స్టార్లతో జానీమాస్టర్ సాన్నిహిత్యం ప్రత్యేకమైనది. ముఖ్యంగా రామ్ చరణ్- జానీ మాస్టర్ ని ఓ ఫ్రెండ్ లా ట్రీట్ చేస్తారు. జానీ మాస్టర్ ని కష్ట కాలంలో ఆదుకున్న హీరోగా చరణ్ కి పేరుంది. ఈ విషయాన్ని జానీ మాస్టర్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇక అతని ప్రతిభను మెచ్చి పలువురు స్టార్ హీరోలు బహుమతులు అందించిన సందర్భాలున్నాయి. తాజాగా ఇప్పుడా జాబితాలో కిచ్చా సుదీప్ కూడా చేరారు. జానీ మాస్టర్ కి సుదీప్ ఖరీదైన మహీంద్ర థార్ కారుని బహుమతిగా అందించారు. ఈ కార్ కాస్ట్ 15 లక్షలు దాకా ఉంటుంది. దానికి సంబంధించిన ఫోటో ఒకటి నెట్టింట వైరల్ గా మారింది. సుదీప్-జానీ మాస్టర్..థార్ కారు ముందు దిగిన ఫోటో నెట్టింట వైరల్ అవుతుంది. సుదీప్ నటించిన విక్రాంత్ రోణా చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సినిమాలో సుదీప్-జాక్విలిన్ ఫెర్నాండేజ్ నటించిన ఓ పాటకి జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసారు. జానీ మాస్టర్ కోలీవుడ్ లో కూడా ఫేమస్ కంపోజర్ గా పేరుగాంచారు. అక్కడి స్టార్ హీరోల చిత్రాలకు పనిచేసారు. ఇటీవలే విజయ్ కథానాయకుడిగా నటిస్తోన్న బీస్ట్ చిత్రంలో అరబిక్ కుతు పాటకు డాన్స్ కంపోజ్ చేసారు. కోరియోగ్రాఫర్లకి..డైరెక్టర్లకి హీరోలు..నిర్మాతలు బహుమతులివ్వడం కొత్తేంకాదు. ట్యాలెంట్ ని ఎంకరేజ్ చేస్తూ అప్పుడప్పుడు ఇలా బహుమానాలు అందిస్తుంటారు. ఈ కల్చర్ ఎక్కువగా టాలీవుడ్ లో కొనసాగుతుంది. ముఖ్యంగా హీరోలు విషయం ఉన్న నవతరం దర్శకుల్ని ప్రోత్సహిస్తూ ఇలాంటి బహుమతులతో లాక్ చేస్తుంటారు. సందర్భం వచ్చినప్పుడు అవకాశాలు కల్పిస్తుంటారు.


PAY BACK TO SOCIETY · SNEHA CLUB | SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com